303831

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

కంటి దర్శనధరం పేనారస్ పెంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలని
బా ఫాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రత్నాలు బజారు, మద్రాసు-3.

ఉదయం *** విజయవాడ బుధవారం 15-11-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 219, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌పైజుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

ముల్కీ సంక్షోభంపై చర్చల్లో కీలక ఘట్టం: ఆంధ్ర-తెలంగాణా మంత్రులు ఢిల్లీ పయనం

ఉభయ ప్రాంతాల నాయకుల వైఖరిలో కొంత మార్పు ఫలితంగా ఒప్పందం కుదిరే అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 14: ముల్కీ సమస్యపై కీలక ఘట్టం సంభాషణలు జరుపడానికి ఉద్దేశించి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన మంత్రులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

వీరు ఢిల్లీలో ఒప్పందానికి రావచ్చునని లేనిపక్షంలో రాష్ట్ర విభజనకు పరిస్థితులు దారితీయగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

పెద్ద మనుషుల ఒప్పందంలో సంతకం చేసిన వారు, అప్పుడు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా వుండినవారు అయిన శ్రీ గోపాలరెడ్డి పెద్ద మనుషుల ఒప్పందంలోని మంచి చెడ్డలు

(మిగతా 3 వ పేజీలో)



ముల్కీ సమస్యపై

2,3 రోజుల్లో పరిష్కారం: ఢిల్లీ వర్గాల విశ్వాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 14: ముల్కీ సమస్యపై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం రెండు, మూడు రోజులలో కనుగొనబడగలదని ఇక్కడ భావిస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ కేంద్ర నాయకులను కలిసికొన్నారు. ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని 2, 3 రోజులలో కనుగొనే అవకాశాలు కనిపిస్తున్నవని అధిష్ఠాన వర్గానికి, ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే వర్గాల వారు విశ్వసిస్తున్నారు.

ఈ సమస్యపై పరిష్కారానికి పలువురు ఆంధ్ర, తెలంగాణా నాయకులను కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ పిలిపించారు. వీరితో ఈయన ఈ వేళ చర్చలు జరుపుతారు.

ఆంధ్ర పార్లమెంటు సభ్యుల వాదం

కొంతమంది కవ్వింపు ప్రకటనలు చేస్తున్నందున ఆంధ్రప్రదేశ్‌లో గడ్డు పరిస్థితి ఏర్పడిందని ప్రధానికి 22 మంది ఆంధ్ర ప్రాంత పార్లమెంటు సభ్యులు సమర్పించిన విజ్ఞప్తిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారంలో ఇంకా ఏ విధమైన జాప్యం జరిగినా, సమగ్ర రాష్ట్ర పరిధిలో సంతృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నాలు దెబ్బతినగలవని చెప్పారు. రాష్ట్రంలో 2:1 నిష్పత్తిలో తెలంగాణా వారికి ఉద్యోగాలు యివ్వడానికి తమకు అభ్యంతరం లేదని కూడా తెలియ చేశారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు శ్రీ బి.ఎస్.మూర్తి, రాష్ట్ర పార్లమెంటుసభ్యుల సమావేశం కన్వీనర్ శ్రీ ఎం. సంజీవరావు, మాజీ మంత్రులు శ్రీయుతులు ఎస్. బి. పి.పట్టాభిరామారావు, ఎ. వి. జి. రాజు, వెనిగళ్ళ సత్యనారాయణ, ప్రసాదరావు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, వుద్దిమదర్శనం, మేడూరి నాగేశ్వరరావు, కె. కోదండరామిరెడ్డి, పి. నరసింహారెడ్డి, ఎన్. జనార్దనరెడ్డి, పి.ఆంధోనిరెడ్డి, డి.కామార్జయ్య, టి. బాలకృష్ణయ్య, పులి వెంకటరెడ్డి, సందా నారాయణప్ప, ఎస్. జోసెఫ్, పి.బయ్యపరెడ్డి యీ విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేశారు.

తెలంగాణా ఎం. పి. శ్రీ గిరి ప్రకటన

లోక్‌సభలోని తెలంగాణా ప్రజాసమితి సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి నిన్న ఒక ప్రకటన చేస్తూ, ముల్కీ నిబంధనలపై బహిరంగ ప్రకటన చేసిన పదిమంది ఆంధ్రమంత్రులను మంత్రివర్గం నుంచి తొలగించవలసినదిగా ముఖ్యమంత్రిని కోరారు.

ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చేసే ప్రయత్నాలకు ఆంధ్రమంత్రుల ప్రకటన అవరోధం కల్పించిందన్నారు. ముల్కీ సమస్యకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణా ప్రజలపై పరిష్కారాన్ని రుద్దవద్దని ప్రధానిని కోరారు. సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనల సమస్య పరిష్కారం సాధ్యంకాదని అందుచేత ఇక ఏలాటి జాప్యం లేకుండా ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలనీ ఆయన ప్రధానికి విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ వెడుతూ తమతో కూడా రమ్మన్న ఆరుగురు మంత్రులు గాక మరి అంతమంది కూడా ఢిల్లీకి ప్రయాణాలు కట్టారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మంత్రులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ పి. బసిరెడ్డి, శ్రీ జలగం వెంగళరావు ఇవ్వాళ ఉదయం ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఢిల్లీ వెళ్లారు.

నిన్న సాయంత్రం మంత్రి శ్రీ అంజయ్య ముఖ్యమంత్రి పిలుపు మీద ఢిల్లీ వెళ్లారు. మంత్రి శ్రీ కిలారిగోపాలనాయుడు, మంత్రి శ్రీ దేవానందరావు కూడా నిన్న ఢిల్లీవెళ్లారు. మంత్రి శ్రీ రాజారావు ఢిల్లీ వెళ్లారు. మంత్రి శ్రీ భగవంతరావు మద్రాసు మీదుగా ఢిల్లీ వెళ్లారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ వెడుతూ తమతో కూడా రమ్మన్న ఆరుగురు మంత్రులు కాక మరి అంతమంది కూడా ఢిల్లీకి ప్రయాణాలు కట్టారు. వాస్తవానికి ముఖ్యమంత్రి వారిని జిల్లాలకు వెళ్లి ప్రజలు నిగ్రహంతో మెలిగేటట్లు చూడమని ఫలాని వారు ఫలాని జిల్లా వెళ్లాలని నిర్దేశించారు. అప్పటికి సరే నన్నారు. కాని అందరూ వారి ఆదేశాన్ని పాటించలేదు.

ఈ వేళ ఉదయం మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఈ రోజు సాయంత్రం మంత్రి శ్రీమతి జయప్రద మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి, మంత్రి శ్రీ మూర్తిరాజు ఢిల్లీ వెడుతున్నారు.

మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు కూడా ఢిల్లీ వెడతారని తెలుస్తోంది. రేపు ఢిల్లీలో జరిగే చర్చలు చాలా ప్రధానమైనవిగా ఇక్కడ భావిస్తున్నారు. నాయకులు ఒప్పందానికి రాగలరని ఒప్పందానికి రాలేక పోతే మటుకు ప్రత్యేక రాష్ట్ర విభజనకు పరిస్థితులు దారి తీయగలవేటటువంటి భయం కూడా వారికి లేక పోలేదు. అందుకు ఉభయత్రా నాయకులు నిన్నటి దాకా చాలా ఎత్తయిన గుర్రాలు స్వారీ చేసినా ఈ వేళ కొంత దిగివచ్చినట్టు చెబుతున్నారు.

గోపాలరెడ్డి ఆశాభావం

"ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య జరిగే సంభాషణల వల్ల ముల్కీ సమస్య పరిష్కారం సాధ్యపడగలదని నేను ఆశిస్తున్నాను. ఉభయ ప్రాంతాల వారు తమ కోర్కెలు గూర్చి గట్టిగా వాదించారు. అయితే ఆచరణ సాధ్యమైన పరిష్కారానికి వారు కట్టుబడి వుంటారని నేను అనుకునియున్నాను", అని మాజీ ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవ్వాళ చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి నాలుగైదు రోజులుగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మాజీమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, శాసన సభ సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి, మంత్రి శ్రీ రాజారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ కార్యదర్శి, విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు మొదలైన వారితో ముల్కీసమస్య పరిష్కారాన్ని గూర్చి మాట్లాడారు.

నిన్న ఈనముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మంత్రి శ్రీ రాజారావులతో జరిగిన టేలిఫోన్ సంభాషణలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సమయంలో కుదిరిన పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన మంత్రులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వీరు ఢిల్లీలో ఒప్పందానికి రావచ్చునని లేనిపక్షంలో రాష్ట్ర విభజనకు పరిస్థితులు దారితీయగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య జరిగే సంభాషణల వల్ల ముల్కీ సమస్య పరిష్కారం సాధ్యపడగలదని నేను ఆశిస్తున్నాను. ఉభయ ప్రాంతాల వారు తమ కోర్కెలు గూర్చి గట్టిగా వాదించారు. అయితే ఆచరణ సాధ్యమైన పరిష్కారానికి వారు కట్టుబడి వుంటారని నేను అనుకునియున్నాను", అని మాజీ ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవ్వాళ చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డి నాలుగైదు రోజులుగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మాజీమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, శాసన సభ సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి, మంత్రి శ్రీ రాజారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ కార్యదర్శి, విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు మొదలైన వారితో ముల్కీసమస్య పరిష్కారాన్ని గూర్చి మాట్లాడారు.

నిన్న ఈనముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మంత్రి శ్రీ రాజారావులతో జరిగిన టేలిఫోన్ సంభాషణలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సమయంలో

"ఫిర్యాదులు, సూచనలు పుస్తకం పెట్టేం, ఏదన్నా దాన్లో రాయండి."

"లైట్లు ఉంటేగా. ఈ చీకట్లో ఎలా రాయమంటారూ?"

రైళ్ల అటకాయింపు నిరోధానికి చర్యలు

— ఎస్. పి. లకు అధికారాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 14: రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ముల్కీ నిబంధనలపై కొనసాగుతున్న ఆందోళన దృష్ట్యా, ఆందోళనకారులు రైళ్లను నిలుపుదల చేయడాన్ని నిరోధించేందుకు తగుకచర్యలు తీసుకొనవలసిందిగా అన్నిజిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లకు గట్టి ఆదేశాలు జారీ చేశారు.

ఆందోళనకారులు ఎప్పుడు, ఎక్కడ రైళ్ల నిలుపుదలకు ప్రయత్నించినా వారిని చెదరగొట్టేందుకు పోలీస్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేయబడినట్టు సీనియర్ పోలీస్ అధికారి చెప్పారు. అవసరమైతే తీవ్ర విషయంలో అదనపు పోలీసు బలగాన్ని అందజేయడం జరుగుతుంది.

ఆందోళనకారులు రైల్వే ఆస్తులను ధ్వంసం చేయకుండా నిరోధించేందుకు వివిధ రైల్వే స్టేషన్లలో పోలీస్ బలగాలను కాపలా ఉంచారు. గూడ్సురైళ్లలో కాపలాగా ఆర్. పి. ఎస్. దళాలను పంపుతున్నారు.

ఆందోళనకారులు రైళ్లను అటకాయిస్తున్నట్లు వివిధ ప్రాంతాల నుంచి వార్తలు వస్తున్నా, తీవ్రమైన సంఘటనలు గాని, అల్లర్లుగాని ఎక్కడా జరగలేదు.

అయితే అటకాయింపబడిన రైళ్లనుంచి ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వెంటనే చర్య తీసుకొనడానికి పోలీస్ కాపలా విస్తృతం చేశారు.

రైల్వే స్టేషన్ల వద్ద ఉంచిన పోలీస్ బలగాలు, ఆర్. పి.ఎస్. దళాలకు, వెంటనే చర్యకు దిగి ఏ ప్రాంతంలోనైనా ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వీలుగా రైల్ కార్లు" సమకూర్చినట్టు పోలీస్ అధికారి చెప్పారు. రైళ్ల అటకాయింపునకు స్వస్తి చెప్పబడేట్టు చూడాలని తాము నిర్ణయించామని కూడా ఆయన అన్నారు. దీనివల్ల పరిస్థితి మెరుగు పడిందని ఆయన అన్నారు. ఇంతకాలం రైళ్లు 10 నుంచి 130 నిమిషాల దాకా నిలిపివేయబడినవి, ఇప్పుడు 10 నిమిషాలు కూడా రైళ్ళు నిలుపుదల ఉండడంలేదని ఆయన అన్నారు.

నిన్న విశాఖపట్నంలో విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జీ జరిపారా? అని ప్రశ్నించగా, వాల్తేరు సమీపంలోని గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద ప్రదర్శకులు హావుర—మద్రాసు మెయిల్‌ను అటకాయించినప్పుడు వారిని చెదరగొట్టడానికి పోలీసులు కొంత బలప్రయోగం చేశారని పోలీస్ అధికారి చెప్పారు.

గుంటూరు, విజయవాడ, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్, ఇతర ప్రాంతాల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి, రైళ్ల నిలుపుదల చర్యలకు తలపడుతున్నందున, పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నట్టు ఇక్కడకు అందిన అధికార వర్తమానంవల్ల తెలుస్తున్నది.

నేటి ఉదయం కృష్ణాజిల్లా గుడివాడలో విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ముల్కీ వ్యతిరేక నినాదాలు చేసినట్టు అధికార వర్గాలవల్ల తెలుస్తుంది.

(8 వ కాలం తరువాయి)

శేషావతారం (రాం) చేగొండి వెంకట హరిరాజు జోగయ్య (రాం) ఎం. సత్యం (రాం) జి. నారాయణమూర్తి (రాం) జి. కోటయ్య (రాం) కె. ప్రభాకరరావు (రాం) ఎం. నారాయణ (రాం) ఇ. వి. గోపాలరాజు (రాం) కె. ఎ. ఎస్. భక్త (రాం) డి. సత్యనారాయణరెడ్డి (రాం) ఎం. నారాయణరెడ్డి (క) డి. శంకరయ్య (క) పి. సత్యనారాయణ (క) కె. వి. కృష్ణారావు (క) కె. ఎస్. మహేంద్ర (క) కె. నాగయ్య (క) జి. శ్రీరాములు (రాం)

అస్సాం అల్లర్లలో సి.ఐ.ఎ. ప్రచ్ఛన్న హస్తం: లోక్‌సభలో పిర్యాదు

న్యూఢిల్లీ, నవంబర్ 14: అస్సాంలో ఇటీవల భాషా వివాదం సందర్భంగా జరిగిన అల్లర్లలో సి. ఐ. ఎ. సహా విదేశీ సంస్థల పాత్ర దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తుల పాత్ర కలదని నేడు లోక్‌సభలో కాంగ్రెస్, సి. పి. ఐ. మార్క్సిస్టు సభ్యులు ఆరోపించారు.

ఈ సందర్భంగా కొన్ని అనుమానాస్పద వైనాల విషయాలు, పరిస్థితులు తమ దృష్టికి వచ్చినవని, అయితే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వాటిని వెల్లడించడం మంచిదికాదని దేశ యాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ సభలో చెప్పారు.

ఇటీవల జరిగిన అల్లర్ల సంఘటనలన్నిటిలోను విదేశీ సంస్థలకు సంబంధం వున్నదని తాను చెప్పడం లేదని, ఇది పెక్కుమంది ప్రజలకు జోక్యం వున్న భావోద్రేకానికి సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు. అదే సమయంలో మన బలహీనతలను కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నామన్న అభిప్రాయం తాను కలుగజేయగోరడం లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ పి. ఆర్. దాస్ మున్షి, తదితరులు ప్రవేశ పెట్టిన సావధాన తీర్మానంపై ఈ అంశం సభలో చర్చకు వచ్చింది.

ఇప్పుడు పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని, గత రెండు రోజులుగా ఎలాంటి సంఘటనలు లేవని శ్రీ పంత్ చెప్పారు. అవగాహన ఇచ్చిపుచ్చుకునే దోరణిలో ఈ అంశం పరిశీలనలో సహకరించవలసిందిగా సభలోని అన్నివర్గాల వారికి, అస్సాం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు అస్సాం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి.సి. గోస్వామి మాట్లాడుతూ, మామూలు పరిస్థితి ఇప్పుడిప్పుడే ఏర్పడు తున్నందువల్ల ఈ అంశంపై చర్చను వాయిదా వేయడం మంచిదిఅన్నారు.

శ్రీ దాస్‌మున్షి, తదితర సభ్యులు మాట్లాడుతూ జాతీయ దృష్టితో తాము ఈ సమస్య పరిశీలించ గలమని సభలో చర్చ, పరిస్థితిని మెరుగు పరిచడంలో దోహదకరం కాగలదని అన్నారు.

శ్రీ పంత్ వివరాలు తెలియజేస్తూ, విశ్వవిద్యాలయ దశలో బోధనాభాష సమస్యపై అస్సాంలో వివాదం, ఉద్రిక్తత, అల్లర్లు చెలరేగడం ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కరమైన విషయమన్నారు. కామరూప్, దారాంగ్, నౌగాంగ్, సిబ్సాగర్, దిబ్రుఘర్ జిల్లాలు ప్రధానంగా అల్లర్లకు గురి అయినవన్నారు.

అల్లర్లలో 31 మంది మరణించినట్టు వార్తలు వచ్చినవని, వీరిలో ముగ్గురు పోలీస్ కాల్పులవల్ల, 18 మంది అల్లర్లు, గృహదహనాలవల్ల మరణించారని, మిగతా 10 మంది వివిధంగా మరణించి ఇంకా సమారం రాలేదనీ మంత్రి చెప్పారు. 126 మంది పోలీసులతో సహా 760 మంది గాయపడ్డారన్నారు.

అక్బర్ అలీఖాన్ ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా ప్రమాణస్వీకారం

లక్నో, నవంబరు 14: ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా అక్బర్‌అలీఖాన్ యివాళ పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అలహాబాద్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు.

లోక్‌సభలో మంత్రి పాయ్ ప్రకటన

రైళ్ల విధ్వంసంవల్ల మరణం సంభవిస్తే దోషికి మరణశిక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 14: రైల్వేఆస్తుల పద్దులు మీరడం, రైళ్ళను ధ్వంసం చెయ్యడం, రైలుమార్గాలను బుద్ధిపూర్వకంగా నాశనం చెయ్యడంవంటి నేరాలకు శిక్షలను మరింత తీవ్రతరం చెయ్యడానికి భారత రైల్వేశాసనాన్ని సవరించాలని సంకల్పించినట్లు రైల్వే మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల కాలంలో చెప్పారు.

రైళ్ళను ధ్వంసం చేయడం వల్ల చావు సంభవిస్తే దోషికి మరణశిక్ష విధింపునకు ఈ సవరణ అవకాశం నమకూరుస్తుందని, ఆయన శ్రీ గంగదేవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తొలిసారి శిక్ష విధింపు పరిమితిని మూడు సంవత్సరాలకు, తర్వాత శిక్ష పరిమితిని 7 సంవత్సరాలకు పెంచాలని కూడా సంకల్పించబడింది. రైలు మార్గాన్ని బుద్ధిపూర్వకంగా ధ్వంసం చేస్తే పది సంవత్సరాల వరకు శిక్ష విధించడానికి ఏర్పాటు జరుగుతుంది.

సెప్టెంబర్, అక్టోబరు మాసాల్లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడులో జరిగిన అల్లర్లలో మొత్తం 4.39 లక్షల రూపాయల మేరకు రైల్వేకు నష్టం సంభవించిందని ప్రధాన ప్రశ్నకు జవాబుగా శ్రీ పాయ్ తెలిపారు.

సమగ్ర రాష్ట్ర పరిధిలో ముల్కీ సమస్య పరిష్కారం

జిల్లా స్థాయి వరకు ఉద్యోగాల ప్రాంతీయీకరణ: 32 మంది ఎం. ఎల్. ఎ. లు ఎం. ఎల్. సి. ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 14: ఉద్యోగాలు జిల్లాస్థాయి వరకు ప్రాంతీయీకరణ జరిపి, నదివాలయం, శాఖాధిపతులు కార్యాలయాలు, ఉమ్మడిశాఖా కార్యాలయాల్లో ఆంధ్ర—తెలంగాణాలకు 2:1 నిష్పత్తిలో ఉద్యోగాలు కేటాయింపుచేస్తూ సమగ్ర రాష్ట్ర పరిధిలో ముల్కీ సమస్యను పరిష్కరించాలని ఇవాళ 32 మంది కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాలకు చెందిన శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

పరస్పర సంప్రతింపుల ద్వారా ప్రాంతీయీకరణ వ్యవధి నిర్ణయించాలని, లేకపోతే ఆ నష్టపోరం కేంద్ర ప్రభుత్వానికి విడిచి పెట్టాలని ఆ సంయుక్త ప్రకటనలో వివరించారు. ఆంధ్ర ప్రాంతంవారి పిల్లలకు జంట నగరాల్లో విద్యా సౌకర్యాలు కలుగజేయాలని ఈ నాలుగు అంశాల ప్రాతిపదికపై సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు.

ప్రధానమంత్రి కొందరు రాష్ట్రవాదులను ఢిల్లీకి ఆహ్వానించారని, అన్ని పక్షాలు, ఉద్యోగ సంఘాలతో సంప్రతించి ఉభయ ప్రాంతాల మధ్య విబేధాలను తొలగించవచ్చునని వారు పేర్కొన్నారు.

"ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంత మందిలో అపోహలు ఏర్పడ్డాయి. చర్చల ద్వారా పరిష్కరించుకోడానికి బదులు, దురదృష్టవశాత్తు కొన్ని ప్రకటనలు, ఖండన మండనలు మూలంగా పరిస్థితి కొంత తీవ్రరూపం దాల్చింది. రాష్ట్రం దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో స్వార్థపరవర్గాలవారు పరిష్కారం అయిపోయిన సమస్యలు గురించి దుమారం లేవదీస్తున్నారు. ఉద్యోగాల సమస్య, దేశవ్యాపింగా ఉన్న నిరుద్యోగ సమస్యలో భాగం. నేడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాము. అధిక ధరలు, భూసంస్కరణలు, పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు జరుపుకోవలసి ఉంది. కావున రాష్ట్ర సమగ్రత పరిధిలో అందరికీ న్యాయం జరిగే విధంగా పరిష్కారం జరిగేందుకు వోర్మిపహించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము" అని ఈ క్రింది 32 మంది తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీయుతులు వి. శ్రీకృష్ణ (శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు) పి. వి. రమణ (కాం) ఎస్. అమరనాథరెడ్డి (కాం), ఎస్. రామచంద్రారెడ్డి (కాం), వంకా సత్యనారాయణ (క), మహమ్మద్ రజాబ్‌ఆలీ (క), ఎం. నానాదాస్ (కాం), వసూద్ అహ్మద్ ఖుర్షీద్ (కాం) బి. రామశర్మ (క) సి. రామచంద్రరావు (ండి) బి. ఎల్లారెడ్డి (కా(, ఎస్. వి. జగన్నాథం (కాం) కె. నారాయణ (కాం) జి. ఆంజనేయశర్మ (కాం) బి. పి. చ్. విజయకుమార్‌రాజు (కాం) పరకాల

(మిగతా 3 వ కాలంలో)

రాజ్యసభలో స్వరన్‌సింగ్ ప్రకటన

పాక్ వైఖరి మారనంతవరకు సేనల ఉపసంహరణ జరగదు

న్యూఢిల్లీ, నవంబరు 14: భవిష్యత్తులో భారత—పాకిస్తాన్‌ల మధ్య మరొక సంఘర్షణ సంభవిస్తుందని తాను అనుకోవడం లేదని, కాని మనం మాత్రం అప్రమత్తంగా ఉన్నామని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

జమ్ము—కాశ్మీర్‌లో అధిక రేఖ గుర్తింపు సమస్యపై సావధాన తీర్మానానికి శ్రీ స్వరన్ సింగ్ సమాధాన మిస్తూ పాకిస్తాన్‌లో నేడు సన్నివేశాలు జరుగుతున్నవో, వాటి పైన మనమెంతో భారత ప్రభుత్వానికి తెలుసు అన్నారు.

గత డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ రేఖపై పరస్పరం అంగీకారం కుదిరి, భారత—పాకిస్తాన్ ప్రభుత్వాలు అమలుపరిచే పరిస్థితులు అంతర్జాతీయ సరిహద్దు నుంచి భారతదేశంలోకి చొరబాటు కోరుకోవడం శ్రీ స్వరన్‌సింగ్ స్పష్టం చేశారు.

భారత—పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరిన పిమ్మట పరిస్థితులు క్రింద అధిక రేఖ గుర్తింపు జరిగే వరకు అంతర్జాతీయ సరిహద్దు నుంచి తమ సేనలను భారత్ ఉపసంహరించుకొనబోదని శ్రీ స్వరన్‌సింగ్ స్పష్టం చేశారు.

పాకిస్తాన్ ఈ విషయంలో జాప్యం చేస్తున్నదని ఆయన అంగీకరించారు. అయితే దీని అర్థం పాకిస్తాన్ సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని కాదని అన్నారు.

అధిక రేఖ గుర్తింపు పై చర్చలు స్థాయి పెంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తాను నిన్న లోక్‌సభలో చేసిన ప్రకటనను శ్రీ స్వరన్‌సింగ్ వివరిస్తూ సైనిక కమాండర్ స్థాయిలో ఒప్పందం కుదరకపోతే, ఈ విషయం సదాతిబలాల ప్రధానాధికారులస్థాయికి వెళ్ళవచ్చునన్నారు.

ఈ చర్చలు కూడా విఫలమైతే, అధికార ప్రభుత్వ ప్రతినిధుల స్థాయిలో చర్చలు జరుగ వచ్చునని, ఇవి అధికారయుక్త చర్చలు కూడా కావలసిన పనిలేదు అయిన అన్నారు.

సభాపతి పదవికి రాజీనామాకు మదియళగన్ నిరాకరణ

మద్రాసు, నవంబరు 14: తమిళనాడు శాసన సభాపతి పదవికి రాజీనామా యివ్వాలని పాలకపక్షమైన డి. ఎం. కె., శాసనసభలో దానితో పొత్తుగల పార్టీలు కోరిన కోరికను సభాపతి శ్రీ కె. ఎ. మదియళగన్ నేడు తిరస్కరించారు.

వారి కోరికను మన్నించలేనందుకు విచారిస్తున్నామని ఆయన నేడోక ప్రకటనలో పేర్కొన్నారు.

తాము రాజీనామా చేయాలని కోరుతూ 182 మంది శాసనసభ్యుల సంతకాలుచేసిన లేఖ తమకు అందలేదని ఆయన అన్నారు. తమలో విశ్వాసలేమిని వ్యక్తంచేసే తీర్మానం శాసనసభ ముందుండగా వారు బయట సమావేశమై ఈ విజ్ఞప్తిచేయడం విచిత్రంగా వున్నదని, యిది సభనట్లు అగౌరవం చూపడం క్రిందికి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానాన్ని నివారించడం కోసం తాము శాసనసభను వాయిదా వేశామన్న భావం కొందరు ప్రజల మనస్సుల్లో కలుగజేయడం జరిగిందని ఇది పూర్తిగా తప్పని ఆయన అన్నారు. ఈ తీర్మానం సభ ముందున్నదని, దానిని చర్చించడానికి సభకు కావలసినంత అవకాశం పుంటుందని ఆయన పేర్కొన్నారు.

సన్నాహ మెవరికి?

అనంఖ్యాక దుర్మార్గ ప్రతిభా విశేష లక్షణములచే మోసముచే పాండవ రాజ్యాన్ని కాజేసి తిరుగులేని రారాజు అయిన దుర్యోధన సభలో విదురుడు ఒక్కడే న్యాయం, ధర్మం అనుసిద్ధాంతము విడువక చేసే బోధలు ఎవ్వరు వినరేదు. దుర్యోధనుడు తన సభలో శ్రీ కృష్ణునికి అవమానింప యత్నించి విఫలుడైన అనంతరం భగవద్భక్తుడైన విదురుడు శ్రీ కృష్ణునిని తన ఇంటికి విందుకు ఆహ్వానించి విందు జరిపినపుడు నిజముగ అది విదురునికి భగవంతునిచే జరువబడిన సన్మానమన్నమాట. ఎవరయితే న్యాయము, ధర్మము పరిరక్షించే సన్మార్గులై ఉంటారో వారు భగవంతునిచే సన్మానము పొందుటకు అర్హులని మనము తెలుసుకోవచ్చును. న్యాయము, ధర్మము ప్రతివారు అవలంబించుటవలన లోకకళ్యాణము తప్పక జరుగును. న్యాయము ధర్మము అలవడ వలెనన్న భగవద్భక్తి ముఖ్యం. భగవంతుని పూజించుటకు భగవంతునిచే సన్మానింపబడుటకు అంబికా దర్బార్ బత్తి అవశ్యము వెలిగించండి. భగవంతునికి వలయు పరిమళ సాంప్రదాయమంతయు అంబికా దర్బార్ బత్తిలో గలదు.

అంబికా దర్బార్ బత్తి తయారుచేయువారు:

AMBICA DURDAR BATHI
Manufacturers AMBICA CHEMICAL PRODUCTS (WE

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును.

ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ స్కూల్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24, ఏలూరు రోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

ఢిల్లీ పియుసి '74
8వ తరగతి పరీక్ష లేకుండా
స్త్రీలు అర్హులు
(కేంద్రము—మద్రాసు/హైదరాబాద్)
బోధనాభాష తెలుగు / తమిళము
వోకల్ & పోస్టల్
ప్రాస్పెక్టస్ రు. 2/—
కడపటి తేది 1—12—72
ఫోన్ నెంబరు: 801407
USHA
Higher Secondary School
Alandur, MADRAS-16.

పోయినది

8—11—72 రాత్రి గుంటూరు నర్సాపురం పాసింజరులో నేను విజయవాడనుండి భీమవరం వస్తుండగా, నా చేతి సంచి, బ్లూ రంగు గలది గుడివాడ—భీమవరం మధ్య పోయినది. అందులో రాజస్థాన్ లాటరీ టిక్కెట్లు 150, యు. పి. 50, పంజాబ్ 100, మద్రాస్ 50 బట్టలు జత లనగా పంచి, చొక్కా, బనియన్, డ్రాయరు వున్నవి. గాజు అవి దొరికిన వారు తీసుకొచ్చిన వారికి తగు బహుమతి ఇవ్వబడును.

కె. యం. కె. ఖైన్, కె. సి. బుక్ డిపో: భీమవరం. పోస్ నెం. 251.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పోండ్‌లూన్స్ మరియు టెక్స్‌టైల్స్ శాఖ

షిప్ ఆటోమొబైల్స్‌కాంపౌండు, భవుదరోడ్, విశాఖపట్నం—4 వద్ద వున్నటు వంటి పనికిరాని స్క్రాప్ పికర్ పిక్‌అప్‌వాన్ ఏ. పి1 వి 1590 ని కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి. ఆసక్తిగల కొనుగోలుదార్లు బండిని పై అవరణలో తనిఖి చేసు కొని తమ కొటేషన్లను సీలువేసిన కవర్లలో సిరికల్చర్ ఎక్స్‌పర్ట్, హౌస్ నెం. 43—12—8 (9), ఆర్.టి.ఓ. ఆఫీసు వెనుక, సుబ్బలక్ష్మీ నగర్, విశాఖపట్నం—4 వారికి దాఖలు పర్చవలెను. సీలువేసిన కవరు మీద "స్క్రాప్ పికర్ వ్యాన్ ఏ. పి. వి 1590 కొనుటకు టెండరు" అని వ్రాయవలెను.

సదరు టెండర్లను 30—11—72 సా: 3 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు (30—11—72) సా: 5 గంటలకు హాజరు అయిన టెండరర్ల సమక్షమున తెరువ బడును.

ఏ కారణము వివరించనే, ఏ టెండరు నైనను లేక అన్ని టెండర్లను నిరాకరించు హక్కు సిరికల్చర్ ఎక్స్‌పర్ట్ వారికి కలదు.

సిరికల్చర్ ఎక్స్‌పర్ట్,
విశాఖపట్నం—4.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు రహదార్లు మరియు భవనముల శాఖ

మాసరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

నవరణ నోటీసు

నం. 11422/D1/72 తేది 28.10.72

విచ్ టెండరు నోటీసు నంబరు 7/72—73 తేది 21—8—72 నకు గాను నవరణ.

ఈ క్రింద కనపరచిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 31—10—72 మండి 30—11—72 తేదికి పొడిగించడమైనది.

నం.	పనియొక్క పేరు
1.	రాపూరు, చిట్వేలోరోడ్ అభివృద్ధి పథకము మైలు 5/0 నుండి 9/1 క్రింద మైలు 5/7 వద్ద బిడ్జి కట్టుటకు మరియు ప్రక్క భాగములు మరియు ప్రక్క గోడలు నదికి ఇరువైపుల నీర్పరుచుట.
2.	రాపూరు, చిట్వేలు రోడ్డు మైలు 5/0 నుండి 9/1 వరకు అభివృద్ధి పథకము క్రింద కోరిన చోట్లలో ప్రక్క గోడలు కట్టుట.
3.	కూడూరు ప్రభుత్వపు ఆర్ట్స్ మరియు సైన్సు కళాశాలయొక్క మిగిలిన పని చేయుట.

టెండరు షెడ్యూలు పొరకు ధరఖాస్తులు తేది 21—11—72 సాయంత్రము 5 గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది 23—11—72 మండి 25—11—72 వరకు ఆఫీసు పని వేళలు కాబడినిమిషములో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయంనుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

(సం) కయ్యూద్ బాషా మొహిద్దీన్
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ప్రజాపనులు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

వీలునామా ప్రకటన

దస్తావేజు నెం. 243 ఆఫ్ 1972
విల్ కేస్ నెం. 5 ఆఫ్ 1972

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అంగలకుదురు గ్రామ కాపురస్తులు శ్రీ పాటిబండ్ల జోగయ్యగారి భార్య హనుమాయమ్మ తన తాలూకు యావదాస్తులను గురించి అనగా అంగలకుదురు గ్రామంలోని డాబా, పెంకుటిల్లు అంగలకుదురు గ్రామ డి.నె.436 బి.4 డి. నె. 436 బి 5 లలో యు. 1.14 సెంట్లు మాగాణి, డి. నె. 442—1 లు యు. 1—39 సెంట్లు, డి.నె. 447 ఎ2 డి. నె. 447 ఎ 1 లలో యు. 0—42 సెంట్లు తన తదనంతరం అంగలకుదురు గ్రామ కాపురస్తులు శ్రీయుతులు ముక్కామల నాగమల్లేశ్వరి, కనగాల పిచ్చయ్య, కనగాల బుచ్చయ్య, వేమూరి అనసూయమ్మలకు చెందునట్లున్నా మొదలైన విషయములతో తేది 12—10—72 న ఒక వీలునామా వ్రాయించినారనిన్నిసదరు శ్రీమతి పాటిబండ్ల హనుమాయమ్మగారు ది. 13—10—72 న మరణించినారనిన్ని శ్రీ కనగాల బుచ్చయ్యగారు ది. 7—11—72 న సదరు వీలునామాను శ్రీ తెనాలి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషను నిమిత్తం దాఖలు చేసినారు. సదరు వీలునామా ఉత్పత్తి విషయమై శ్రీ తెనాలి సబ్ రిజిస్ట్రారుఆఫీసులో తేది 12—12—72న విచారణ జరుగును. సదరు వీలునామా ఉత్పత్తి విషయమై ఆక్షేపించువారుసదరువాయిదాతేదికి తనుకుగల శాక్షీసాధనములతోస్వయముగాకాని లేక క్రమమయిన వకీలుద్వారాగాని శ్రీ తెనాలి సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. సాక్షులకు సమనులు చేయించుకొనదలచిన వాయిదాతేదికి పది రోజులకు ముందుగానోజరై తెలియపరచుకొనవలెను.

పి. ఆర్. ఎస్. మూర్తి, సబ్‌రిజిస్ట్రార్,
సబ్‌రిజిస్ట్రార్ ఆఫ్‌ఎస్యూరెన్స్, 10.11.72

అణుశక్తి శాఖ
రాజస్థాన్ అణుశక్తి కేంద్రము

Advt. No. 10/Plant/72:—

రాజస్థాన్ అణుశక్తి కేంద్రము, "అణుశక్తి" పొన్న, కోట సచివాలయం (రాజస్థాన్) చే నిర్వహించబడుచున్న సి. హెచ్. ఎస్. పోస్టుటల్ నందు పేట్రన్ ఉద్యోగానికి దరఖాస్తులు తేది 30—11—72 వరకు కోరబడు చున్నవి. ఈ ఉద్యోగం తాత్కాలికమైనది కాని నిరవధికముగా కొనసాగించబడవచ్చును.

జీతం రు. 450—25—575.

అసాధారణమైన అర్హతలు, అనుభవము గల వారికి హెచ్చు ప్రారంభవేతనము యిచ్చుటకు పరిశీలన జరుగును. జీతముతోపాటు నెలకు రు. 12.50 లు వంతున యూనిఫారమ్ అలవెన్సు, నెలకు వాషింగ్ అలవెన్సు క్రింద రు. 4.50లున్ను నెలకు రు. 60 వంతున మెస్సింగ్ అలవెన్సు పొందగలరు. మరియు ఉచితముగా పర్చివరు వుండనటువంటి సింగిల్ నివాసవసతిని కేంద్రప్రభుత్వోద్యోగులు పొందు యితర సాధారణ అలవెన్సులు ప్రాజెక్టుకు అన్వయించు రేట్లలో పొందగలరు.

అర్హతలు :—సీనియర్ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ నర్సిఫికేట్, రిజిస్టర్డ్ "ఎ" గ్రేడు నర్స్‌లండ్ మిడ్ వైఫ్. ఐదు సంవత్సరముల అనుభవము. యిందు మూడు సంవత్సరములు వార్డ్‌సిస్టర్‌గా ఒక ప్రఖ్యాతి చెందిన పెద్ద వైద్యశాలలో పని చేసి యుండవలెను.

మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులై టీచింగ్ లేక నర్సింగ్ ఎడ్మినిస్ట్రేషన్‌లో గుర్తించిన కోర్సును పూర్తి చేసి యుండవలెను. అర్హతలు/అనుభవమును అసాధారణమైన గొప్ప అనుభవము/అదనపు అర్హతలు గల వారి విషయములో సడలించబడును.

దరఖాస్తులు రెండు కాపీలను మరియు ఇటీవల తీయించు కున్న పాస్‌పోర్టు ప్రమాణంలో గల ఫోటోను జతపర్చి, అన్ని సర్టిఫికేట్లకు అటెస్టు చేయబడిన కాపీలను జత పర్చి పంపవలెను. దరఖాస్తులను సాధారణ రాగితంపై పేరు, చిరునామా, పుట్టిన తేది వివాహితులా లేక అవివాహితులా? విద్యార్హత్వలు పొందికైక అర్హతలు, పూర్వానుభవము, నిర్వహించిన విధులు/పనులు వివరములు ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నట్లయితే, ఎంప్లాయర్ చిరునామా, ప్రస్తుత వేతనము, స్కూలును నడిపిస్తుటి నుండి దరఖాస్తు చేస్తున్న తేదీ వరకు నిర్వహించిన పనులు వగైరా వివరములో పంపవలెను. ప్రతి దరఖాస్తుతోనూ తిరిగి జమరానటువంటి క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ అర్డరును రు. 5/—లు విలువగల దానిని (షేడ్యూలు కుంములు/తెగలకు రు. 1.25) అకౌంట్సు ఆఫీసరు, ఆర్ ఎవిసి, పొన్ను—అణుశక్తి, పయూ—కోట (రాజస్థాన్) వారిపేన్న డ్రా చేసి జత పర్చవలెను. దరఖాస్తులను ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (ఎస్టాబ్లిష్‌మెంట్), రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, పి. ఒ. అణుశక్తి, కోట, రాజస్థాన్ అను చిరునామాకు పంపవలెను.

విరలాంగులైన రక్షణ దళములలోని వ్యక్తులకు, యుద్ధంలో మరణించిన రక్షణ దళములకు చెందిన వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులకు దరఖాస్తులతో పోస్టల్ ఆర్డర్లు జతపర్చుట మినహాయింపు యివ్వబడినది.

ఇతర ప్రదేశములకు చెందిన అభ్యర్థులకు యింటర్వ్యూకు పిలిచినపుడు రాను పోను రైలు/బస్ ఛార్జీ రెండవ తరగతి మేరకు సమాన మార్గమునసరించి చెల్లించబడును. వారు తగిన మనీ రసీదులు ఈ సందర్భములో దాఖలు పర్చవలెను. అన్ని సమంగా వున్నప్పటికీ షేడ్యూలు కులములు/తెగలు/మహిళ స్థానికులైన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

ప్రభుత్వంలో లేక ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న అభ్యర్థులు తమపై అధికార్ల ద్వారా దరఖాస్తు చేయవలెను.

davp. 645(203)72

ఢిల్లీలో ముఖ్యమంత్రి శ్రీ పి.వి.తో కేంద్రనాయకులచర్చలుప్రారంభం

డిసెంబరు 1 న ఆత్మాహుతికి అమృతరావు నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 14 : ముల్కీ నిబంధనల పూర్తిగా రద్దు చేయాలని, లేదా ఆంధ్రప్రదేశ్‌ను నిర్విజించాలని కోరుతూ గుంటూరు గాంధిమిషన్ వ్యవస్థాపకుడు శ్రీ టి. అమృతరావు ప్రధానికి తంతిసందేశం పంపారు. ఏలాంటి సర్దుబాటులు అంగీకారం కావన్నారు. డిసెంబరు మొదటి తేదీన ప్రధాని యింటిముందు ఆత్మాహుతి చేసుకుంటానని కూడా శ్రీఅమృతరావు తెలియజేశారు.

జగ్గయ్యపేటలో రిలే నిరాహారదీక్ష

జగ్గయ్యపేట, నవంబరు 14: జగ్గయ్యపేట విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. నిన్నటి దీక్షలో ఎన్.వి.ఎస్. రంగనాయకులు, జి. నరసింహారావు, కె. సాంబశివరావు, ఎస్. నారాయణ, బి. శంకరరావు పాల్గొన్నారు. ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని ఆంధ్రులకు న్యాయం చేకూర్చాలని వారు కోరారు. (స్వ.వి.)

శ్రీనగర్‌లో భూకంపం

శ్రీనగర్, నవంబర్ 14: శ్రీనగర్, దాని పరిసర ప్రాంతాలలో మొన్న అర్ధరాత్రి వేళ స్వల్పంగా భూమి కంపించింది. ఈ ప్రకంపనం అయిదు నిముషాలపాటు వున్నది. జన నష్టం గాని, ఆస్తి నష్టంగాని జరిగినట్లు వార్తలు రాలేదు.

ఢిల్లీకి 1050 కిలో మీటర్ల దూరం పామీర్ పీఠభూమిలో ఒక మామిడి భూకంపం సంభవించినట్లు ఢిల్లీలో రికార్డయింది.

ముల్కీ సమస్యకు కొద్ది రోజుల్లోనే ప్రధాని ఒక పరిష్కారాన్ని కనుగొనే సూచన

న్యూఢిల్లీ, నవంబరు14: ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనల మూలంగా ఉత్పన్నమయిన సమస్యలకు సత్వర పరిష్కారాన్ని కనుగొనడం కోసం కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి చెందిన నాయకులు నిన్న ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో "గట్టి సమాలోచనలు" ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు నిన్న ఇక్కడకు వచ్చినవెంటనే కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ, హోంశాఖసహాయ మంత్రులు శ్రీ కె. సి. పంత్, శ్రీ ఆర్. ఎస్. మీర్దా, ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆయనతో పలుసమావేశాలు జరిపారు.

చర్చల పురోగతి గురించినాగాని, సాధించదలచిన పరిష్కార మార్గం గురించినాగాని అధికారయుతంగా ఏమీ తెలియలేదు. అయితే ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఉభయ ప్రాంతాలకు ఆమోదయోగ్యమయిన ఒక పరిష్కారాన్ని రానున్న కొద్దిరోజుల్లో కనుగొనగలరని కాంగ్రెసు అధ్యక్షునికి ముఖ్యమంత్రికి సన్నిహితులయినవారు చెబుతున్నారు.

క్రిందటిసారి చర్చల్లో పాల్గొన్న ప్రముఖ ఆంధ్ర, తెలంగాణా నాయకులందరికీ పిలుపులు వెళ్లాయి. వారంతా రేపుగాని, ఎల్లుండిగాని ఇక్కడకు రాగలరని భావిస్తున్నారు.

ముల్కీపై రాజీ లేదు: తెలంగాణా ఉద్యోగుల స్పష్ట ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14: ముల్కీ నిబంధనల విషయంలో రాజీ లేనేలేదని, వాటిని పూర్తిగా అమలు పర్చాలనీ తెలంగాణా ఉద్యోగుల గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ కార్యాచరణ సంఘం నవంబర్ 12 వ తేదీన జరిపిన సమావేశంలో స్పష్టంగా తీర్మానించినట్లు పుద్యోగుల సంఘం సమావేశకర్త శ్రీ కె. రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సచివాలయంలోను, డైరెక్టరేట్ కార్యాలయంలోను పుద్యోగుల నిష్పత్తి వ్యవహారం తెలంగాణా పుద్యోగులకు ఆమోద యోగ్యం కాదు. ఇటువంటి నిష్పత్తి గత 16 సంవత్సరాలుగా వున్నప్పటికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాఖాధిపతులు యీ నిష్పత్తిని ఎప్పుడు అమలు పర్చలేదు. ఇక పై కూడా యీ నిష్పత్తి అమలుపర్చబోరు.

'కలిసిపనిచేయము'

ఆంధ్ర అధికారుల వద్దగాని, ఒకే కార్యాలయంలో ఆంధ్ర పుద్యోగులతో గాని కలిసి పని చేయటానికి తెలంగాణా పుద్యోగులు నిరాకరిస్తున్నారు. అందుచేత తెలంగాణాకు ప్రత్యేక సచివాలయం, ప్రత్యేక డైరెక్టర్ల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణా పుద్యోగులు కోరుతున్నారు. ఇది ఒకటే ముల్కీ నిబంధనల అమలుకు వీలు కలిగిస్తుంది. తెలంగాణా సచివాలయం, డైరెక్టరు కార్యాలయాలను తెలంగాణా అధికారులే నిర్వహించాలి. అప్పుడే తెలంగాణాలోని నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కలుగుతాయి.

తెలంగాణా మంత్రులపై విమర్శ

కొంతమంది తెలంగాణా మంత్రులు అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిని కూడా తెలంగాణా పుద్యోగులు ఖండించినట్లు ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు. ముల్కీ నిబంధనలకు సంబంధించినంతవరకు తెలంగాణా మంత్రుల మధ్య ఒకే అభిప్రాయం లేదు. కాగా ఆంధ్ర ప్రాంతమంత్రులలో మటుకు ముల్కీకి వ్యతిరేకంగా ఏకాభిప్రాయంతో వున్నారు.

ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలు పర్చటానికి డిసెంబరు 3 వ తేదీలోగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొనకపోతే తెలంగాణా ఉద్యోగులు ప్రత్యక్ష చర్యలు తీసుకొంటారని కూడా కార్యాచరణమండలి హెచ్చరిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

గృహాలలో విద్యుత్ వాడకంపై ఆంక్షలు తొలగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 14 : ఇళ్లల్లో విద్యుత్ వాడకంపై 1972 ఆగస్టులో రాష్ట్ర విద్యుత్ సంస్థ విధించిన ఆంక్షలను యిప్పుడు తొలగించారు.

1972 నవంబరు 10వ తేదీన రాష్ట్ర విద్యుత్ సంస్థ జారీ చేసిన ఆదేశం ప్రకారం యింకపై గృహాలలో విద్యుత్ వాడకం నెలకు 100 యూనిట్‌ల వరకు ఉండవచ్చునని పేర్కొన్నారు. అయితే 1972 ఆగస్టు నెలలో విద్యుత్ వాడకం 101 నుండి 135 యూనిట్‌లు ఉన్న గృహాలలో మటుకు యింకపై నెలకు 100 యూనిట్‌లు మించి వాడరాదు. ఆగస్టులో 135 యూనిట్‌లకు మించి వాడకం గలవారు వారి వాడకంలో 75 శాతం ఇప్పుడు వినియోగించుకొనవచ్చు.

లోగడ విద్యుత్ సంస్థ జారీ చేసిన ఆదేశం ప్రకారం గృహాలన్నింటికి 25 శాతం కోత విధించారు.

చీరాలలో అఖిలపక్ష సదస్సు

చీరాల, నవంబరు 14: శ్రీమతి ఎం. వి. సుబ్బమ్మ అధ్యక్షతన మొన్నరాత్రి ఇక్కడ అఖిలపక్ష సదస్సు జరిగింది. శాంతియుతంగా సమ్మె చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టి కేంద్ర, రిజర్వు పోలీసు దళాలను, ఉపసంహరించివేయాలని సదస్సు ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి భావాలు తెలంగాణా ఆందోళనకారుల భావాలను ప్రతిబింబిస్తున్నందువల్ల పార్లమెంటుసభ్యులు శాసన సభ్యులు రాజీనామా చేయాలని వక్తలు కోరారు. ముల్కీ నిబంధనల సమస్యను త్వరితగతి చేస్తున్నందుకు కొంత మంది శాసన సభ్యులు సహా పలువురు వక్తలు ఆందోళన వెలిబుచ్చారు.

నిరాహార దీక్ష

బాపట్ల ఆర్ట్స్ కళాశాలకు చెందిన శ్రీ సి. బి. ఒ. సుబ్బారాయుడు, పి. ఎస్. నిరంజన్, పి. వి. ఆర్. శేషశాయి 12 నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు. 15 వరకు వారు కొనసాగిస్తారు. ఈపూరుపాలెం విద్యార్థులు పిరులు మొన్నరాత్రి పెద్ద బహిరంగసభ జరిపి ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను తగులబెట్టారు.

కొలంబో, నవంబరు 14 : శ్రీలంకలో విలాస వస్తువులు, అనేక నిత్య జీవితావసర వస్తువుల ధరలు అయిదు నుంచి ముప్పయి శాతంవరకు మొన్నటినుంచి పెరిగాయి. వీటి మీద ప్రభుత్వము అదనంగా పన్నులు విధించిన ఫలితం ఇది.

ముల్కీ నిబంధనల రద్దు కోరుతూ
చీరాలలో న్యాయవాదుల ప్రదర్శన: విద్యార్థులచే బస్సుల అటకాయింపు

(స్వకీయ విలేఖరి)

చీరాల, నవంబరు 14 : చీరాల న్యాయవాదులు నిన్న ముల్కీ నిబంధనల అమలుకు నిరసనగా కోర్టులకు గైరు హాజరయినారు. ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని, సి. ఆర్. సి. దళాలను ఉపసంహరించాలని నినాదాలు చేస్తూ వారు పురవీధులుగుండ ప్రదర్శనగా వెళ్లారు.

ఇది ఇలా ఉండగా రైల్వే స్టేషన్ ఆవరణ నుంచి సి. ఆర్. పి.ని ఉపసంహరించ గలమని ఒంగోలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ నిన్న విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులుజాంద్రపేట వద్ద తిరువతి—కాకినాడ ప్యాసింజరు రైలును నిలిపివేసి హోస్ పైపులను తొలగించారు. రైలు వ్యాక్యూమ్ లేకుండానే వెళ్లింది.

స్టూవర్ట్‌పురం విద్యార్థులు చీరాల—బాపట్ల మధ్య నడిచే అన్ని బస్సులను అటకాయించి వాటిని, అవి బయల్దేరిన స్థలాలకు తిప్పి పంపించారు.

సత్రంపాడువద్ద బస్సుల అటకాయింపు

ఏలూరు, నవంబర్ 14: నిన్న ఉదయం సత్రంపాడు వద్ద విద్యార్థులు ప్రతిఆర్. టి. సి. బస్సును కొంతసేపు నిలిపి వేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌బస్సును చాలాసేపు ఆపివేశారు. ఆర్. టి. సి. అధికారులు పోలీసు కాపలాతో ఆ తర్వాత దానిని పంపించారు. విద్యార్థుల సమ్మె శాంతియుతంగా జరుగుతోంది. వారు తరగతులకు హాజరుకావడం లేదు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం మంచిదని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. సోతుబూరగూడ ముల్కీ నిబంధనల రద్దు కోరుతూ పెద్ద వూరేగింపు జరిగింది. (స్వ.వి)

వంశధారలో వరదల నిరోధం: కేంద్ర సంఘంచే సమగ్ర పథకం

న్యూఢిల్లీ, నవంబరు 14 : కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక సంఘం ఆంధ్ర,ఒరిస్సా ప్రభుత్వాలతో చర్చలు జరిపి, ఆ రెండు రాష్ట్రాలలో ప్రవహించే వంశధార నదిలో వరదల నిరోధంపై ఒక సమగ్ర నివేదికను తయారు చేయగలదని కేంద్ర నీటిపారుదల శాఖమంత్రి డా. కె. ఎల్. రావు నిన్న లోక్‌సభలో ఒక ప్రకటనలో తెలియ జేశారు.

ఈ సంవత్సరం వర్షాకాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో సంభవించిన వరదలు, తుపానులవలన మొత్తం 111 కోట్ల రూపాయలు నష్టం సంభవించినట్లు కూడా డా. రావు తమ ప్రకటనలో తెలియ జేశారు.

1971 లో 631 కోట్ల నష్టం

1953—71 కాలంలో వరదల వలన సరాసరి నష్టం 126 కోట్లు. అయితేఅన్నింటికంటే 1971లో అత్యధిక నష్టం అంటే 631 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు కూడా డా. రావు తెలిపారు.

ఈ సంవత్సరం అస్సాం, కేరళ, ఒరిస్సా, రాజస్థాన్, యు. పి., బెంగాల్‌లో వరదల వలన పెద్ద మొత్తంలో నష్టం సంభవించింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలో భారీ వర్షాలు తుపాను వలన పెద్ద నష్టం సంభవించింది అని ఆయన పేర్కొన్నారు.

—:o:—

'ముల్కీల రద్దు లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం'

విజయవాడ పాలిటెక్నిక్ విద్యార్థుల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 14 : విజయవాడ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు యీ క్రింది ప్రకటన చేశారు.

"13వ తారీఖున వార్తాపత్రికలలో వెలువడిన 32 కళాశాలల ప్రతినిధులు సమైక్య రాష్ట్రపరిధిలో ముల్కీ నిబంధనలను సవరించాలని చేసిన ప్రకటనను చూసి మేము ఆశ్చర్యం చెందాము. ఇది కేవలం కొన్ని రాజకీయ శక్తుల ప్రాబల్య ప్రభావమువలన ఆంధ్ర విద్యార్థుల ప్రజల ముఖ్య ఆశయమైన ఎట్టి స్థిరతలులేని ఆంధ్రప్రదేశ్ లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం నిర్మాణం కొరకు యువకుల విద్యార్థులు శాంతియుత పోరాటాన్ని కొనసాగించవలసిందిగా విద్యార్థిలోకానికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఇందుకు మేధావులు, వివిధ వర్గాలకుచెందిన ప్రజలు రాజకీయవిబేదాలను ప్రక్కకునెట్టి విద్యార్థులు ఉద్యమానికి తమ అండదండలు అందజేయవలసిందిగా కోరుచున్నాము."

యువకులు విద్యార్థులు, స్వార్థపరులు, అభివృద్ధి నిరోధకులవలన్ పడకుండా,చిచ్చిన్న కరళత్వలకు లోబడకుండా ఆంధ్రులహక్కుల ఆశయసాధనకై ఎంతటి త్యాగాలకైనా సంసిద్ధులు కావలసిందిగా కోరుచున్నాము అని ఈ ప్రకటన విజ్ఞప్తి చేసింది.

గుంటూరువారి ఖండన

గుంటూరు, నవంబర్ 14: "బాపట్లలో జరిగిన అఖిలాంధ్ర కళాశాల విద్యార్థి నాయకుల సమావేశం తీసుకున్న నిర్ణయాలను తప్పు ద్రోవ పట్టించుటకు ఉద్దేశ పూర్వకంగా మరియొక సమావేశం జరపడానికి అల్ప సంఖ్యాకులయిన కొంతమంది నిర్ణయించినట్లు వార్తాపత్రికలలో చూసి విచారిస్తున్నాము" అని బి. విజయరాజకుమార్ (జ. కె. సి. కళాశాల) నిన్న ఇక్కడ ప్రకటించారు. కాపున సదరు విజయవాడ సమావేశములో 15 వ తేదీన తీసుకోగల నిర్ణయములకు ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి సంయుక్త కార్యాచరణ సంఘమునకు ఏ విధమయిన సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు అందరమూ సమైక్యంగా నిలబడి ఈ ముల్కీ మహామారిని రద్దు అయ్యేవరకు పోరాటం సాగిద్దాం అని ఆయన విజ్ఞప్తి చేశారు.

బందరులో విద్యార్థుల ఉద్యమం ఉధృతం

బందరు, నవంబరు 14: ఎక్క విద్యార్థి కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ముల్కీకి వ్యతిరేకంగా, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని సాగిస్తున్న ఆందోళన సందర్భంలో నిన్న సాయంత్రం కోనేరు సెంటరులో జరిగిన బహిరంగ సభకు విద్యార్థుల నాయకులు శ్రీ గవుడిగర టారావు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి, వేమూరి వారాయణమూర్తి, ఎం. కృష్ణ, కె. ఎస్. పి. రావు, పి. మోహనరావు, కువారీమణులు కొనకళ్ల సౌర్వతి, గొట్టిపాటి జయలక్ష్మి, తలుపుల భానులక్ష్మి, కనుమల్ల నిర్మల ప్రసంగించారు. ప్రభుత్వ ఆంధ్ర వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించి, ముల్కీ రద్దు చేయాలని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలని వక్తలు సభలో హెచ్చరించారు.

విద్యార్థుల ఉద్యమం రోజు రోజుకు ఉధృతం అవుతున్నది. అన్ని పార్టీల పెద్దలు, స్థానిక ప్రముఖులు కూడా ఈ ఉద్యమాన్ని బలపరుస్తున్నారు.

శ్రీ నిజాం. ప్రసన్నాంజనేయులు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

లక్నో, నవంబరు 14: యు. పి. లో గవర్నమెంటు మెడికల్ కాలేజీలో బోధన చేస్తున్న గవర్నమెంటు ఆసుపత్రులలో పని చేస్తున్న డాక్టర్లు స్రయోనేటు ప్రాక్టీసు చేయడాన్ని రాష్ట్రప్రభుత్వము నిషేధించింది.

మనోహరన్ అన్నా డి. ఎం. కె. లో చేరిక

మద్రాసు, నవంబరు 14 : లోక్ సభలో డి. ఎం. కె. పక్షం నాయకుడైన శ్రీ కె. మనోహరన్ అన్నా డి. ఎం. కె. పార్టీలో చేరారు.

అన్నా డి. ఎం. కె. తాత్కాలిక అర్గనైజర్ శ్రీ కె.వి.కృష్ణస్వామి నిన్నరాత్రి యీవిషయం ప్రకటించారు. లోక్‌సభలో డి. ఎం. కె. సభ్యుడైన శ్రీ సోమసుందరం యిదివరకే అన్నా డి. ఎం. కె.లో చేరారు.

ఇప్పుడు లోక్‌సభలో డి. ఎం. కె. పార్టీ బలం 20కి తగ్గిపోయింది. లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో 23 మంది డి. ఎం. కె. అభ్యర్థులు గెలుపొందారు. వారిలో శ్రీ రాజారాం మరణించారు. ఇద్దరు అన్నా డి. ఎం. కె.లోచేరారు. రాజ్యసభలో శ్రీ కృష్ణస్వామి ఒక్కరే అన్నా డి. ఎం. కె. పార్టీకి చెందిన సభ్యులు.

రాజీనామాచేయాలని మదియళగన్‌కు డి. ఎం. కె. లేఖ

మద్రాసు, నవంబరు 14 : సభాపతి శ్రీ మదియళగన్‌పట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఆయన ఆ పదవికి రాజీనామా చేయాలని కోరుతూ ఆయనకు ఒకలేఖ పంపాలని డి. ఎం. కె. దాని మిత్రపక్షాలకు చెందిన శాసనసభ్యుల సంయుక్త సమావేశం నిన్నరాత్రిఇక్కడ నిర్ణయించింది.

డి. ఎం. కె. అధ్యక్షుడు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శంసమావేశానికి అధ్యక్షత వహించారు.

లేఖపై 182 మంది సంతకాలు చేశారు. దీనిని రేపు శ్రీ మదియళగన్‌కు అందజేస్తారు.

గవర్నర్ షాతో కరుణానిధి సమావేశం

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న సాయంకాలం రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షాను కలుసుకుని శాసనసభ సమావేశంలో జరిగిన సంగతులను వివరించారు.

గన్నవరంలో పూర్తి హర్తాళ్

గన్నవరం, నవంబరు 14 : కృష్ణాజిల్లా గన్

అంతర్జాతీయ సంబంధాల్లో బలప్రయోగ చర్యలకు స్వస్తి

— రష్యా ప్రతిపాదనకు భారత్ మద్దతు

న్యూయార్క్, నవంబరు 14: అంతర్జాతీయ సంబంధాలలో బలప్రయోగ చర్యలు కూడదని సమితి సర్వప్రతినిధి సభలో చేసిన ప్రతిపాదనను భారత్ సహా పెక్కు అరబ్ దేశాలు బలపరిచాయి. అయితే చైనా ఈ ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించింది.

రష్యా ప్రతిపాదనపై చర్చలు కొనసాగుతున్నది.

బలప్రయోగ చర్యలను విడనాడటమే కాక, అస్త్రాల వినియోగాన్ని శాశ్వతంగా నిషేధించాలని కూడా సోవియట్ ప్రతినిధి గత వారంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

భారత ప్రతినిధి శ్రీ సమర్‌సేన్ మాట్లాడుతూ బలప్రయోగ చర్యలపై నిషేధాన్ని ఒక అణ్వస్త్రాలకే పరిమితం చేయరాదని, మాకుమ్మడి హత్యాకాండకు వినియోగించే అన్ని రకాల ఆయుధాలను నిషేధించాలని గట్టిగా కోరారు.

చైనా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చియావోకువాన్—హువామాట్లాడుతూ,రష్యా ప్రతిపాదన పచ్చినోటుపని, అభివృద్ధి నిరోధక స్వభావం కలిగినదని అన్నారు.

ప్రపంచం పై అణ్వస్త్రాల ఆధిపత్యాన్ని సంపాదించాలన్న కృతనిశ్చయాలను నిజం చేయడానికే అమెరికన్లలో కీలక ఆయుధాల పరిమిత ఒప్పందాన్ని రష్యన్లు కుదుర్చుకున్నారని చెప్పారు.

సోవియట్ నాయకులు "సర్వాధికారులుగా ప్రవర్తిస్తున్నారని, అయినప్పటికీ సమితిలో శాంతి ప్రవచనలు పలుకుతున్నారని చైనా వీరు ఆయుధాలన్నీ విసర్జించి ఒక్కసారిగా బుపుద్దులు లుగా మారిపోయినట్లు ప్రజలు నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని 1968 లో రష్యా తన మిత్రదేశమైన చెకోస్లొవాకియాపై దండయాత్ర జరిపేందుకు లక్షలాదిసైన్యాన్ని వందల కొలది విమానాలను, వేలకొద్దీ టాంకులను తరలించినదని అయినా రష్యా ప్రతినిధి సమితిలో 1969 లో ప్రపంచ శాంతి, భద్రతలను కాపాడాలన్న ప్రతిపాదన తేవడం విడ్డూరంగా వున్నదని చైనా ప్రతినిధి పేర్కొన్నారు.

ఇతరత్రా పశ్చిమాసియా సమస్యపై ఈజిప్టు రష్యా బాహాటంగా జబరదస్తీ చేయడానికి, ఈ చర్యలకుబట్టి రష్యామాటలు కేవలం బూటకమని తెలుస్తున్నదని ఆయన అన్నారు.

భారత ప్రతినిధి మాట్లాడుతూ భారత ఉపఖండంలో సమరసు వాతావరణం కోసం కృషి చేస్తున్నామని వియత్నామ్‌లో కూడా ఏర్పడ్డ తరలింపు కొనసాగుతున్న హత్యాకాండ, విధ్వంసకాండ త్వరలోనే అంతం కాగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

ఇజ్రేల్ దురాక్రమణను అంతం చేయవలసి వున్నది. గనుక ఆయుధ బలం మితియోగంలో తమకు హక్కులు కలవని లిబియా, సోమాలియా, లెబనాన్,కువైట్‌లు పేర్కొన్నాయి.

16 మంది రాష్ట్ర మంత్రులు ఢిల్లీ పయనం

(1 వ పేజీ తరువాయి)

కష్ట సుఖాలు, తరువాత పరిపాలనలోవచ్చిన చిక్కులు, పరిపాలకుడుగా గ్రహించినవారై సందుపల్ల ఇప్పుడు ఏర్పడిన ప్రతిష్టంభనను గూర్చి పరిశీలన చేసి, ఉభయ ప్రాంతాల నాయకులు పరస్పర అవగాహనలో పని చేస్తే ఆంధ్ర ప్రదేశ్ సమైక్యత కొనసాగగలదని నమ్ముతున్నారు. ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య పరస్పర అవగాహన పుష్కలమని కూడా శ్రీ గోపాలరెడ్డి వెల్లడించారు.

ఉభయ ప్రాంతాల నాయకుల చర్చల వచ్చింది మొట్టమొదటిది ముల్కీ సమస్య. పెద్దమనుషుల ఒప్పందంలో క్రింది ఉద్యోగాలకే ఈ రక్షణ అని ఉదహరించబడివుంది. కొందరు తెలంగాణా నాయకులు, ప్రధాన కార్యదర్శి మొదలుకొని సర్వంసహా ఉద్యోగాలకు ముల్కీ వుండాలని విపరీత వాదం చేసిన వారు లేకపోలేదు. పెద్ద మనుషుల ఒప్పందంలో ఉదహరింపబడిన భావాన్ని అనుసరించే పార్లమెంటుచేసిన చట్టంలో తహసీల్దార్లు ఉద్యోగాల పరకు తెలంగాణాలో రక్షణలు కల్పించబడినవి.

సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు ఉమ్మడి కార్యాలయాలలో రాజధాని నగరంలో ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు 2:1 నిష్పత్తిలో ఉద్యోగాలు వుండడానికి రెండు ప్రాంతాల వారు అంగీకరిస్తున్న హంజామే.

అంతకు మించి స్థానికి పోరాదని ఆంధ్ర నాయకులు అంటున్నారు. శాఖాధిపతి క్రింది ఉద్యోగం దాకా ప్రాంతీయరణ చేయాలని తెలంగాణా వారు కోరుతున్నారు. పూర్వం వున్న స్థితిని సాధారణంగా మించి పోవడానికి ఆంధ్ర నాయకులు అంగీకరించడం లేదు.

ముందు ఆంధ్ర ప్రాంతానికి ఎన్ని ఉద్యోగాలు వుండాలి? తెలంగాణావారికి ఎన్ని ఉద్యోగాలు వుండాలి? అది ముందు తేల్చుకోవాలి. తేల్చుకున్నాక రక్షణ పెట్టుకున్నంత పరకు ఎవరి ఉద్యోగాలు వారికివుండేట్లు చూడాలి. అంతకు మించి ఒకరి ఉద్యోగాలు ఒకరు అనుభవిస్తూ వుంటే వారి ఉద్యోగాలకు భంగం లేకుండా ఇతరప్రాంతం వారికి ప్రమోషన్ ఇచ్చి వున్నవారికి అదనపు ఉద్యోగాన్ని నియమించాలి.

ఉదాహరణకు నిజామాబాద్‌జిల్లా వున్నది. అక్కడ ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు పదవి వుంటే, అది తెలంగాణా వారు తీసుకోవచ్చు. దాన్ని ఆంధ్రులు కోరరు. ఏ ప్రాంత ఉద్యోగాలు ఆ ప్రాంతానికి కేటాయించబడినప్పుడు సమస్యలు జాబితాలో వున్నవారికి లిఫ్ట్ ఇంజనీర్ ఉద్యోగానికి ప్రమోషన్ వచ్చినప్పుడు అది ఎవరికి పోవాలనేది తగాదాగా వస్తుంది. ఈ విషయంలో భవిష్యత్తులో ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. తెలంగాణా వారు చెబుతున్న ప్రకారం 1400 గజిటెడ్ ఉద్యోగాల్లో తమకు కేటాయించబడిన వాటిలో ఆంధ్రులు వున్నారని ఇందులో నైపుణ్యత సంఖ్య ఎక్కువగా, తరువాత ఇంజనీర్లు.

ఒకసారి నైపుణ్యాలు నైపుణ్యాలు వున్నవారిని కొందరిని ఎరవేస్తే అనుభవులు నివడం కష్టమని ప్రభుత్వానికి ప్రాణాలు తెలుస్తోంది. ఇప్పుడు తెలంగాణాలో నైపుణ్య పరీక్ష పాస్ అయిన డాక్టర్ల సంఖ్య సమృద్ధి వుంది. కనుక వారికి కేటాయించబడిన పదవులు వారికి ఇచ్చి, ఇప్పుడు ఇవ్వబడుతున్న వారిని అదనపుఉద్యోగాల్లో పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంటే సమస్యలను ఈ సర్దాట్లు 1956 నుంచి రాష్ట్ర తయారీ తరువాత తెలంగాణా వారి వాదాన్ని గతులలోపల బంధించి కన్నా, సమస్యలు జటిలాలు ఇవి పరిష్కారం తయారైనవి నేటి భవిష్యత్తులో నేడు సమస్యలు అ పరిష్కారం పొందకపోవచ్చు ని ఆంధ్ర నాయకుల వాదన.

మావి మావి, మావిమావి, మావి మావొద్దు మావి మావొద్దు, అని తెలంగాణా నాయకులు అంటున్నారు. ఎవరి జడ్జెట్ వారికి వేరుగా వుంది. ఎవరి ఉద్యోగాలు వారివి వున్నాయి. ఎవరి కష్ట వారిదిగా వుంటే భారత దేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనూ లేనన్ని ప్రత్యేక ఏర్పాట్లు తెలంగాణాకు జరగటం, వెనుదిరిగి చూసుకుంటే కేంద్ర ప్రభుత్వానికే పాడలు పుట్టించేటు.

సహేతుకమైన గడువులో ప్రత్యేక ఏర్పాటు తగ్గడం మంచిదని నిష్పాక్షికుల భావన. మాకు న్యాయం చేయమని అంటూ తెలంగాణా నాయకులు అధిక సౌకర్యాలు అడుగుతున్నారని, ఎవరి ఉద్యోగాలు వారివి, ఎవరి జడ్జెట్ వారిది అయినప్పుడు ఇవి సమన్వయత అడం లోని సాగగలదని ఆంధ్రప్రాంతం వారే గాక, భారత దేశంలో ఇతర ప్రాంతాల వారు కూడా ఇప్పుడు ప్రతిపాదిస్తున్నారు.

రాజధాని నగరంలో ఆంధ్రులకు విద్యా సౌకర్యాలు తెచ్చి ఇరిగిన ఆందోళనకు నిందను తెలంగాణా నాయకులు ఇంతకు పూర్వం పుండిన ముగ్గురు పుఖ్యమంత్రులు పైనే వేస్తున్నారు. ఇప్పుడు బి. ఎస్. పి., బి.నాథ్ పి.వి. ల పరకు కూడా ఆంధ్రులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రభుత్వ కళాశాలలో సైతం ప్రవేశం వుండాలనే ప్రతిపాదన ఒకటివచ్చింది. ఇక్కడి ప్రభుత్వకళాశాలల్లో డబ్బు మీదిదా అనే ప్రశ్న కూడా తెలంగాణా వారు అనక పోలేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని నాలుగు కళాశాలల్లో కూడా ప్రవేశం వుండాలని ఆంధ్రుల వాదం. మిగతా స్టైపేట్ కళాశాలలు పాతికలో ఆంధ్రులకు ప్రవేశం వున్నదని తెలంగాణా వారి వాదం. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కళాశాలల్లో, శాస్త్ర విషయాల్లో మినహా మిగతా నాటిల్లో, నైనా ఆంధ్రులకు ప్రవేశం ఇవ్వాలని మధ్యవర్తి ప్రతిపాదన.

ఆంధ్రులకు రాజధాని నగరంలో విద్యా సౌకర్యాలు విస్తృతం చేస్తామని తెలంగాణా నాయకులు అంటున్నారు. అవేవో దయాధర్మ భిక్షంగానాక, సమాన హక్కులు గల పౌరులుగా గౌరవప్రదంగా లభించాలని ఆంధ్ర నాయకుల వాదం. ఈ విషయంలో సర్దుబాటు సాధ్యమని ఉభయ ప్రాంతాల నాయకులు అంగీకరిస్తున్నారు.

ఉద్యోగాలు, విద్యాసౌకర్యాల విషయంలో ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉంటే పరిష్కారం సాధ్యమని ఉభయ ప్రాంతాల నాయకులు అంగీకరిస్తున్నా, రాజధాని నగరంలో విషయంలోనే కొంత పట్టింపు హెచ్చుగా ఉంది. రాజధానిలో విద్య, వైద్యము, ఉపాధిల్ల నలో ఆంధ్రులకు సమాన హక్కులు ఉండాలని ఆంధ్ర నాయకులవాదం.

హైదరాబాద్‌లో తమకు అధిక సౌకర్యం ఉండాలని ఇదివరకు లేని సౌకర్యాలు ఆంధ్రులు కోరరాదని తెలంగాణా వారి వాదం.

దేశమంతటిలో ఇతర రాజధానులన్నిటిలో పోల్చి ఆంధ్ర రాజధాని నగరంలో కూడా ఆంధ్రులకు న్యాయం చెయ్యమనే ఆంధ్ర నాయకులు కోరుతున్నారు.

మంత్రి శ్రీ హుణిక్యరావు ఢిల్లీ వెళ్లారు. ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఖాదర్ అలీఖాన్ కూడా ఢిల్లీ వెళ్లారు.

16 మంది మంత్రులు ఢిల్లీ పయనం

16 మంది మంత్రులు ఢిల్లీ వెళ్లారు. మొత్తం 29 లోను సగానికి పైగా ఆప్తులు నియమించబడినవారు. ఆప్తులు నియమించబడినవారు కూడా ఢిల్లీ వెళ్లారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇక్కడి నుంచి రైలులో వెళ్లారు వెళ్లారు.

ముఖ్యమంత్రి అయినా రమ్మనమని పిలిచారని అన్నట్లుగా వున్నదట వారు అంటికి వెళ్లారని, రాజధానికి పిలుపేదని చెప్పినట్లు తెలుస్తోంది.

విజయవాడ డివిజన్‌లో 36 రైళ్ల అటకాయింపు

— గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రద్దు

విజయవాడ, నవంబరు 14: విజయవాడ, సికింద్రాబాదుల మధ్య నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ (నం. 1, నం. 2) లను నేటి నుంచి రద్దుచేశారు.

ఇవాళ 30 చోట్ల విద్యార్థి ప్రదర్శనలు 30 చోట్ల 36 రైళ్లను అటకాయించారు. ఇందులో 8 ఎక్స్‌ప్రెస్ బండ్లు, 10 ప్యాసెంజరు బండ్లు, 4 సూడ్సు బండ్లు ఉన్నాయి.

ఎక్స్‌ప్రెస్ బండ్లను న్యూపర్వీపురం, నేటిపాలెం, నిడుబ్రోలు, సింగరాయకొండ, అప్పికట్ల, బొబ్బిలి, రావులి,ద్వారపూడి,రాజమండ్రి, పామర్రుకోట, నుదురుపాడు, గుండ్లకమ్మ లోనూ, ప్యాసెంజరు బండ్లను గిద్దలూరు, గజ్జలకొండ, మార్కాపురం,మాచర్ల, ధ్వారపూడి, అనపర్తి,కొవ్వూరు,చెర్లపాలెం, పళ్లిపాలెం, కైకలూరు, చిగంటాం, నేటిపాలెం, చీరాల, స్టువర్ట్‌పురంలలో అటకాయించారు.

221 ఎక్స్‌ప్రెస్ (గుంటూరు—బాల్లి)ను నుదురుపాడులో 135 నిముషాలు ఆపు చేశారు.

నం. 227 (గుంటూరు గడగ్) ప్యాసింజరును గిద్దలూరులో 127 నిముషాలు ఆపారు.

నిడదవోలు రైలు స్టేషన్లో మధ్య 12 స్టేషన్లకు నిప్పుపెట్టారు. చీరాల, స్టువర్‌పురం మధ్యలో కొన్ని వాగుకు వారధి తొలగించారు.

'72 ఆఖరులోగా 3 వ వేతన సంఘం తుది నివేదిక లభ్యం

న్యూఢిల్లీ, నవంబర్ 14: మూడవ వేతన సంఘం తుది నివేదిక ప్రస్తుత నూతన సంవత్సరం 1972 ఆఖరు లోగా అందగలదని భావించబడుతున్నదని, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ కె.ఆర్. గణేష్, నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

తుది నివేదిక ఎప్పుడు అందు తుందో చెప్పాలని జనతా పక్షం సభ్యులు పెరుగుపరిపూర్తిగా కష్టం రాగల విషయం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు భృతి ఎందుకివ్వలేదని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ పి. డి. పాండే ప్రశ్నకు శ్రీ గణేష్ సమాధానమిస్తూ రెండు మాసాల క్రిందట ప్రకటించిన తాత్కాలిక మధ్యంతర 5 శాతం రూపాయలకు మించి వేతనం పొందేవారికి వర్తింప జేయబడుతుందని ఈ మధ్యంతర భృతి పెంచబడుతుందని, తుది నివేదిక వచ్చే పరకు వేచి వుండగల స్థితిలో ఆ ఉద్యోగులకు వున్నదని వేతన సంఘం దానంతటదానే ముందే చేయడం జరిగిందని వివరించారు.

పింఛను దారుల విషయంలో వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి మధ్యంతర విషయం పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వేతన సంఘం సిఫార్సుల ప్రభావాన్ని ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుంటుందా అని శ్రీపీకేంద్ర పటేల్ ప్రశ్నించగా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మధ్యంతరం కేంద్ర ప్రయోజనం మధ్యంతరం లభ్యత ప్రభుత్వాల బాధ్యత అని శ్రీ గణేష్ సమాధానమిచ్చారు.

ఆయా రాష్ట్రాల ప్రజల ఇబ్బందులు వున్నప్పటికీ అధికారుల ఉద్యోగులూ మధ్యంతరం ఉద్యోగుల మధ్య వివిధ కార్పొరేషన్లు ప్రభుత్వం తంతితపాలా శాఖ యిలాంటి ఉద్యోగులకు సంబంధించిన సంఘాన్ని నిర్ణయం చేయడం వారి పని. అందుకు తర్వాత ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందని మంత్రి వివరించారు.

శ్రీయుతులు భూపేష్‌గుప్తా, ఎం. కె. మూతా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వోద్యోగులకు అత్యవసర వస్తువుల సరఫరాకు నిమిత్తమైదారుల మధ్యవర్తి స్టోర్స్ వర్తావరణ ప్రాంతాన్ని విస్తృతం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని మంత్రి చెప్పారు.

ముల్కీ రద్దు లేదా ప్రత్యేక రాష్ట్రం

కేంద్రానికి సచివాలయ ఆంధ్ర ఉద్యోగుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14: ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని, లేదా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సచివాలయోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. సుందరరావు అధ్యక్షతన సచివాలయంలోని ఆంధ్ర ఉద్యోగులు గెజిటెడ్ సమావేశమై పార్టమెంటుకు, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

ఈ తీర్మానంలో క్రింది విధంగా వున్నది. "ముల్కీ నిబంధనలను ఏ రూపంలో అమలు జరిపినా అది సమైక్య ఆంధ్రప్రదేశ్ భద్రతకు విరుద్ధమవుతుంది. రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు ద్వితీయశ్రేణి పౌరులుగా మారి పోతారు. తమ స్వంత రాజధానిలోనే ఉపాధి, విద్యాసౌకర్యాల విషయంలో రాజ్యాంగం గ్యారంటీ ఇచ్చిన ప్రాథమిక హక్కులనే వారు కోల్పోతారు. ఈ విధంగా హక్కులు నిరాకరించబడటం దేశంలో మరెక్కడా లేదు. అందుచేత పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వం విజ్ఞతతో పరిశీలించి ముల్కీ నిబంధనలను రద్దు చేయాలి. లేదా తెలంగాణా ప్రజలు ప్యూడల్ వ్యవస్థ నాటి అవశేషమైన ముల్కీని కోరుతున్న పక్షంలో వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి.

సచివాలయంలోని కార్యదర్శులలోను, ఉప కార్యదర్శులలోను చాలా మందిలో తెలంగాణకు చెందిన ఐ. ఎ. ఎస్. అధికారులే వున్నారు. ఇది చాలా కాలంగా జరుగుతున్నది. మారిన పరిస్థితిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులను ప్రతిశాఖలోను నియమించాలి. రెండేళ్లకు మించిన సర్వీసు వున్న అధికారులు ఏ శాఖలో వున్నా వారిని వెంటనే బదిలీ చేయాలి."

పంచదార ధర పెంపుదల: కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 14: పంచదార ధర పెంపుదలపై విస్తృత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో సభ్యులు ఆందోళనను వెలిబుచ్చారు. ఈ పెంపుదల పేదమధ్యతరగతివారిపై భారం మోపినట్లేనని వారు అన్నారు. ధర పెంపుదలతో పాటు స్వేచ్ఛావిక్రయంలో పంచదార కొరతను తగ్గించవలసిందని కూడా కొందరు అన్నారు.

టారిఫ్ సంఘం నివేదిక వచ్చేవరకు ప్రభుత్వం వేచి వుంటే బాగుండేదని శ్రీ కె. సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కొత్త విధానం వలన పేదమధ్యతరగతివారికంటే మిల్లులకే ఎక్కువ లాభదాయకమని శ్రీ మహిపత్‌మోహతా అన్నారు.

పంచదార విధానం గురించి కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ వివరిస్తూ భారత సంఘం నివేదిక ప్రకారం చెరకు ధరల నిర్ణయింపబడినట్లు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం 39 లక్షల టన్నుల పంచదార అవసరమవుతుంది. 1969—70 లో 42 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది. కాగా యిది గత సంవత్సరం 37 లక్షల టన్నులకు పడిపోయింది. రైతులకు ప్రోత్సాహం గా వుండటానికై చెరకు ధర పెంచినట్లు, మంత్రి వివరించారు.

పంచదార ధరను ప్రభుత్వం పెంచకపోయినట్లయితే మిల్లు యజమానులు కోర్టుకు వెళ్ళి వుండేవారని మంత్రి అన్నారు.

అస్సాంలో పరిస్థితి

అస్సాంలో భాషాసమస్య పై చర్చ జరుగాలని కొందరు సభ్యులు పట్టుబట్టగా ఆ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడేవరకు వేచి వుండవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వారికి సలహా యిచ్చారు. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని వుండగా పరిష్కారం కుదుర్చటం సాధ్యం కాదని ప్రధాని అన్నారు.

సికింద్రాబాద్ డివిజన్‌లో రైళ్ళ అటకాయింపు

హైదరాబాదు, నవంబరు 14: ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళన మూలంగా దక్షిణ మధ్యరైల్వేలోని విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్‌లలో రైళ్ల రాకపోకలకు అంతరాయంకల్గింది.

సికింద్రాబాద్ డివిజన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు, నాలుగు ప్యాసింజరు రైళ్లు అటకాయించబడినాయి.

పోగ తూపులో ప్యూయల్ కాలిపోతున్నదా? మైకో సర్వీసు పొందండి



దగ్గిరలో ఉన్న మైకో సర్వీసు స్థానానికి వెళ్లండి. బారాలైస మైకో స్పేర్ పార్టులన్నీ దొరుకుతవి — ఎలిమెంట్లు, రెలిచరీ వాల్వులు, నాజిల్స్, ఫిల్టర్ ఇన్‌సర్టులు మొదలైనవి. అంతేకాదు — మైకో తయారుచేసిన నిపుణులైన పనివారి సర్వీసు కూడా లభిస్తుంది. బిల్చితంగా ప్యూయల్ ఆదా అయేటట్లు, పూర్తి పవర్‌తో పనిచేసేటట్లుగాను వారు చూస్తారు.

MICO SERVICE

అధికారయుతులైన విక్రయదార్లు:

- శ్రీ అరుణా ఆటోమొబైల్సు పోస్టు బాక్సు నెం. 12, కాకినాడ.
- ప్యారమౌంట్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ గిప్సన్ కాలనీ, కర్నూలు
- ఇన్‌డస్ట్రియల్ ఇంజనీర్సు 1/155 మౌంట్ రోడ్డు, మద్రాస్-2
- స్వస్తిక్ డీశల్ అండ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ "స్వస్తిక్ హౌస్" ఆర్. ఆర్. వీధి, బ్రంకు రోడ్డు, నెల్లూరు
- శ్రీ అరుణా ఆటోమోబైల్సు పోస్టు బాక్సు నెం. 396 బందరు రోడ్డు, విజయవాడ-2
- శ్రీ దుర్గ డీశల్ హౌస్ జవహర్ ఆటోనగర్, విజయవాడ-7
- నేషనల్ ఆటో & హార్డువేర్ స్టోర్సు కాశేశ్వరరావు రోడ్డు,విజయవాడ-2
- శ్రీ అరుణా ఆటోమోబైల్సు డాబా గార్డెన్స్, విశాఖపట్నం-4

మాలవీయ కమిటీ నివేదిక పరిశీలన

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 14: తమిళనాడు, సహజవాయువుల సంస్థ, పెట్రోలియం మంత్రిత్వశాఖల పని తీరుపై దర్యాప్తు చేసిన మాలవీయకమిటీ, విదేశీ నూనె కంపెనీలను జాతీయం చేయాలని సిఫారసు చేయలేదు.

నేడులోక్‌సభలో పెట్రోలియం, రసాయనాలశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే ఒక ప్రశ్నకు సమాధానంగా పై విషయం తెలియ జేశారు. మాలవీయ కమిటీ నివేదిక, నూనెకంపెనీల జాతీయకరణకు సంబంధించినది కాదని ఆయన పేర్కొన్నారు.

మాలవీయ సమితినివేదిక ప్రభుత్వ పరిశీలనలో కలదని ఆయన తెలిపారు. ఈ నివేదికలో పెద్ద భాగాన్ని ప్రభుత్వం నిరాకరించినట్లు వచ్చిన వార్తలు నిజంకాదని కూడా మంత్రి తెలిపారు.

—:o:—

శాంతివన్‌వద్ద నెహ్రూకు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 14: నేడు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జవహర్‌లాల్ నెహ్రూ 83వ జయంత్యుత్సవం జరిగింది.

రాజధానిలో స్వర్గీయ నెహ్రూ సమాధి అయిన శాంతివన్‌ను నేటి ఉదయం రాష్ట్రపతి శ్రీ గిరి, ఉపరాష్ట్రపతి శ్రీ హిదాయతుల్లా, ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధి, లోక్‌సభ సభాపతి ధిల్లాన్ ప్రభృతులు సందర్శించి సమాధి పై పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

సమాధి ఆవరణలో బడిపిల్లలు నెహ్రూకు ప్రియతమమైన గులాబీ మొక్కలనునాటారు. వేలాదిమంది యువకులు, వృద్ధులు సమాధిని దర్శించి ముకుళిత హస్తాలతో జోహార్లర్పించారు.

విశాఖ న్యాయవాదుల ప్రకటన

ముల్కీతో సమగ్ర రాష్ట్రం సాధ్యం కాదు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, నవంబరు 14: తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఏకమైపోవడం వల్ల, ఆయన ఆంధ్ర ప్రాంత ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని విశాఖపట్టణం న్యాయవాదుల సంఘం నిన్న జరిపిన అసాధారణ సమావేశంలో తీర్మానించింది.

జి. ఒ. పేరుతో ముల్కీ నిబంధనలను అమలు చేయడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రయత్నించారనీ, జంటనగరాల నుంచి తెలంగాణా నుంచి వేలాది ఆంధ్రులు బయటికి గెంటివేయబడే పరిస్థితిలో ఆ ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేసిందని వీరు గుర్తుచేశారు. అప్పుడు మంత్రిగా ఉన్న శ్రీ నరసింహారావు ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా తెలుసునని, వారి ముల్కీ నిబంధనల వల్ల ఆంధ్ర ప్రాంతానికి చేరి కలగదన్న ప్రాంతీయ కాంగ్రెస్ తీర్మానానికి ముఖ్యమంత్రి భాగస్వామిరావడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల, విద్యార్థుల విశ్వాసాన్ని ముఖ్యమంత్రి కోల్పోయారు కనుక ఈ సమస్యపై నిర్ణయం చేసే బాధ్యతను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి వదిలివేయాలని తీర్మానించారు. ముల్కీ నిబంధనలతో సమగ్ర రాష్ట్రం ఏర్పాటు సాధ్యం కాదన్న విషయాన్ని ప్రధాని గుర్తించాలనుకూడా పేర్కొన్నారు. కాంగ్రెస్ రాజకీయాలకోసం ఆంధ్ర—తెలంగాణా ప్రజలను బలిపి ఉంచడం సమంజసం కాదన్నారు.

శాసనసభను ప్రోరోగ్ చేస్తూ తమిళనాడు గవర్నర్ ప్రకటన

మద్రాసు, నవంబర్ 14: ప్రభుత్వం సలహాపై తమిళనాడు గవర్నర్ ఉభయ శాసన సభలను నేడు ప్రోరోగ్ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఈ విషయం ప్రకటిస్తూ మళ్లీ శాసనసభ సమావేశం జరిగేతేదీ తర్వాత నిర్ణయించబడుతుందన్నారు.

నిన్న శాసనసభ నీతాశాల సమావేశం ప్రారంభమైన గంటకు సభాపతి శ్రీ మదిఅళగన్ సభను డిసెంబర్ 5 వ తేదీకివాయిదా వేశారు.

—:o:—

లండన్,నవంబర్ 14: బ్రిటన్, ఐర్లాండ్, తూర్పు, పశ్చిమ జర్మనీలు, నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్‌లలో తీవ్రమైన గాలులు తాకిడి నిన్న అనేకళ్లు కూలిపోయినవి. ఈ సంఘటనలో సుమారు 54 మంది మరణించారని, మరి అనేకమంది గాయపడ్డారని సెల్లాడబడింది.

ఈ గాలులు గంటకు 200 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేశాయి.

ఆయా దేశంలో అనేక ఇంటి కప్పులు, గోడలు, చెట్లు కూలిపోయినవని తూర్పు జర్మనీ వార్త ప్రకటనలో తెలుపుతోంది.

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. కార్తీక శుద్ధ నవమి, 1972సం. నవంబరు 15 బుధవారం
శుద్ధ నవమి రా. 10-02, శతభిషం రా. 1-41, వర్జ్యం ప. 8-55 ల 10-31 కు.
నవంబరు 16 గురువారం
శుద్ధ దశమి రా. 8-38, పూర్వాభాద్ర రా. 12-49, వర్జ్యం ఉ. 7-52 ల 9-24 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేదావి దొమవరించిన
నరవర యధ్యేయము తన మనంబునకును దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. కార్తీక శుద్ధ నవమి
బుధవారం

ఉత్కళ కాంగ్రెసు నిర్ణయం

ఆదివారంనాడు ఉత్కళ కాంగ్రెసు సభలో వెలువడిన నిర్ణయం ఆశ్చర్యం కలిగించేదిగా లేదు. దాని సారాంశం ఏమిటంటే — కొంతకాలంకింద శ్రీమతి నందినీశతపథి నాయకురాలుగా ఉన్న కాంగ్రెసుపార్టీతో కలిసిపోవటానికి నిశ్చయించుకున్నట్లు ప్రకటించిన నిర్ణయాన్ని ఉత్కళ కాంగ్రెసు నాయకత్వం ఇప్పుడు ఉపసంహరించుకుంటున్నది. ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ కాంగ్రెసులో చేరిన తమ పార్టీవారిని బయటికి వచ్చివెయ్యమని కోరుతున్నారు. ఈ పరిణామాలన్నీ కట్టక్‌లో జరుగనున్న ఉపఎన్నిక మీద తమ ప్రభావం చూపించకుండా ఉండవు; అనలు ఆ రాష్ట్ర రాజకీయాలనే మార్చివెయ్యగలవు. ఈ మార్పులు విలాగ ఉంటాయో చెప్పటం కష్టం. శ్రీ బిజూపట్నాయక్ వస్తుతపు కాంగ్రెసు ప్రభుత్వంత్వరలో పడిపోగలదని అంటున్నారు. కాంగ్రెసు నాయకులు శ్రీమతి శతపథి నాయకత్వం, ఆమె ప్రభుత్వం సుస్థిరంగా ఉంటాయంటున్నారు. ఉత్కళ కాంగ్రెసుతోబాటు కొందరు మాజీ స్వతంత్రపార్టీ వారు గూడా నేటి ఒరిస్సా కాంగ్రెసు ప్రభుత్వానికి మద్దతు ఇవ్వటం మానుకో బోతున్నట్లు వార్తలు సూచిస్తున్నాయి. వస్తుతం 140 సీట్ల శాసన సభలో బలాబలాలు ఈ విధంగా ఉన్నాయి: కాంగ్రెసు 94; స్వతంత్ర 26; ఉత్కళ కాంగ్రెసు 7; కుడి కమ్యూనిస్టుపార్టీ 4; జార్కండ్ పార్టీ 2; ఎడమ కమ్యూనిస్టుపార్టీ 2; జన కాంగ్రెసు 1; ఇండిపెండెంట్లు 4. కాంగ్రెసు వారిలో 28 మంది ఉత్కళ కాంగ్రెసునుంచి వచ్చినవారే. వారిలో కొందరు ఆది వారం ఉత్కళ కాంగ్రెసు సభలో ప్రముఖంగా పాల్గొన్నారుట. శ్రీ బిజూ పట్నాయక్ కోరినట్లు ఆయన అనుచరులు, మాజీ స్వతంత్రపార్టీ వారు కాంగ్రెసుని వదిలివేస్తే శ్రీమతి శతపథి నాయకత్వం కింద ఇప్పుడు మెజారిటీకల కాంగ్రెసుపార్టీ మైనారిటీ పార్టీ అవుతుంది. కట్టక్ ఉపఎన్నిక ఈ నెల 26 న జరగాలి. ఇంతలోపల ఏర్పడే పరిణామాలు ఏవిధంగా ఉంటాయో, ఈ ఉపఎన్నిక జరిగి ప్రయోజనం ఏమిటో ఇంతలోనే తెలియవచ్చు. ఒరిస్సా రాజకీయాలలో చురుకుతనంలేదని ఎవరూ అనలేరు. ఒరిస్సా ప్రజలు ఏమనుకుంటున్నారో కట్టక్ ఉపఎన్నికవల్ల కొంతవరకయినా తెలియకమానదు.

ముల్కీ వివాదంలో ఇమిడిఉన్న మౌలిక రాజకీయ అసంతృప్తి

సంస్కృతి—సాంప్రదాయం— ప్రాంతం— భాష—వీటినన్నిటినీ సమన్వయంచేసేచరిత్ర కలిసి ఒక జాతిని రూపొందిస్తాయి. అంత మాత్రాన అది శాశ్వతంగా ఒక చట్రంలో ఇమిడి వుండకపోవచ్చు.

స్వాతంత్ర్యం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలన్నారు. దానిలో అన్ని గొడవలూ పరిష్కార మవుతాయని వూహించివుండవచ్చు. మత ప్రాతిపదికతో భారతదేశం రెండయింది. కాని పాకిస్తాన్‌ను తిరిగి అది రెండుగా విడిగొట్టను మతం అడ్డుకోలేక పోయింది. అల్లాగే భాషా ప్రయుక్తరాష్ట్రం పేరులో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విభజనను భాష అరికట్టలేదని విస్పష్టం అవుతోంది.

సంఘంలో ఏ సంస్కరణ వుద్యమం ప్రారంభమైనా—అందులో అంతర్లీనమైన అనేక సమస్యలతోపాటు అధికారమొకటిగలదాట అనివార్యంగా వుంటుంది. దీనిని విస్మరించి చేసే పరిష్కారాలు అంత ఫలప్రదం కాకపోవచ్చును. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ అవతరణకు దారితీసిన పరిణామాలు యీ సమస్యాన్ని వెల్లడిస్తాయి. ఆంధ్రప్రదేశ్ అవృద్ధికి అనుసరించవలసిన పాలసీ—ప్రాంగాములపై పరిణామాలు లేవు. పదవుల పంపకాలు—వాటి అనుభవంపై కండిషన్లు విధించారు. మంత్రివర్గంలో ఎవరెంతమంది అని—ముఖ్యమంత్రి ఏర్పాటుచేయకుండి ఎంతకాలం వుండాలని. ఆంధ్రప్రదేశ్ అవతరణకు ఇట్టి అవసరాలు ప్రాంతీయతత్వాలే ఆధారమైనప్పుడు దాని ఆధారంతో మరింత ప్రాంతీయతత్వం అవిర్భవిస్తుంది. దీనిని సంతృప్తి పరచడం రీజనల్ కమిటీ అన్నారు. వుద్యోగాల పంపకంలో 21 అన్నారు. బడ్జెట్ ఖర్చులు అంతేనన్నారు. అంటే ఆంధ్రప్రదేశ్ అవతరణలోనే విభజనకు విత్తనాలు నాటారన్నమాట.

దేశంలో పెరిగే ఆర్థికదుస్థితి, నిరుద్యోగ నిష్క్రాంతిణను యీ అడ్డుగోడలు పరిష్కరించవు కాని—ప్రత్యేక రాష్ట్రంవుంటే అంతా పరిష్కారమవుతుందనే భ్రమను ఎప్పుడు ఆవరమనుకుంటే అప్పుడు పురికొల్పుతనవి పునాదులవుతాయి. 1969 లో తెలంగాణాలో జరిగిన విడబాటు వుద్యమం—ఆంధ్రులు అనుభవించిన బాధలు దీనినుండే ఉద్భవించాయి.

కాని అధికారవర్గం యీ సమస్యను నేరుగా పరిష్కరించేదానికి మారుగా—దీనిని రాజకీయముటాకలహంక్రింద మార్చి—అధికారపార్టీలో పెనుగులాటలు పరిష్కారానికి వూతకుంది. అదయినా తిరిగి సమయం దొరికినప్పుడు విడబాటు వుద్యమానికి అవసరమైన అన్ని పునాదులనూ మరింత గట్టివేయనే అన్నట్లు—రీజనల్ కమిటీ అనుమతిలేకుండా అసెంబ్లీలో బడ్జెట్ ప్లాన్ కాకూడదని! తెలంగాణాకు ప్రత్యేక బడ్జెట్ ప్రత్యేక సెక్రటరీ—తెలంగాణాలోక్యాబినెట్ ఉద్యోగులు లేకపోయినా అనిపించేగాయం ఆంధ్రుల అవసరాలు కుదించాలి. ముఖ్యమంత్రి తెలంగాణా మందే వుండాలి! పార్టీలో మెజారిటీ నిర్ణయాలు వీటికక్కరలేదు. బడేజ్జనుకున్న ముల్కీనియమాలు 12 ఏండ్లకు లాగారు. అంటే అవి ఆంధ్రప్రదేశ్ వున్నంతకాలం వుంటాయన్నమాట. లేకుంటే అందోళన—విడబాటు తప్పదు!

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రభుత్వంలేదు. రెండున్నాయి. రాష్ట్రం నిరంతా అసంతృప్తి అయితే—దానికంట్రోలు చేసే తెలంగాణా రీజనల్ కమిటీ— ప్రత్యేక బడ్జెట్ ముల్కీ రూల్సు! గవర్నమెంటులో గవర్నమెంటుగా ఎందుకుండాలంటే—విభజనచిన్న రాష్ట్రాలు దేశ ఐక్యతకు భంగం చేస్తాయంటారు. యీ మాటలు చెప్పే ప్రభుత్వమే రెండు కోట్ల జనాభా వేసి అస్సాంలో అరడజను రాష్ట్రాలు ఏర్పరచింది. త్రిపుర—అస్సాం—మేఘాలయ—నాగాలాండు —మిజోలాండు, అరుణాచల—ఇంకా ఎవో నాలుగు అక్కలబుడ్డ అరుణాచలానికి ఒక రాష్ట్రం.

రాష్ట్ర రాజధానిలో రాష్ట్ర జనాభాలో ఒకభాగమైన ఆంధ్రులను హక్కులుండవు! ఒకవైపు సానుభూతి—సెక్యులరిజం, సౌభ్రాతృత్వం—కాని ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి మండలిలో ప్రాంతీయ ప్రాతినిధ్యమేకాక కులప్రాతినిధ్యం. వెనుకబడిన మనుషులను ముందుబడిన జాతులు అని విత్తప్రచారం. అంతా అధికారాన్ని పదింగా కాపాడుకోవడం విద్యా—దానికొరకు దామాషాలు ఏప్రాంతానికి ఎవరికి—ఏకులానికి ఎంత అనే చవక రాజకీయ తత్వము మినహా మరేమీకాదు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యత నిలబడాలంటే ఇతర విషయాలు ఎట్లా వున్నా ఆంధ్రులంతా ఒకే జాతి—వారిలో జాతిగా ఎక్కువ తక్కువలు లేవని గుర్తించాలి. దీనికి గీటురాయి ముల్కీ నిబంధనలు రీజనల్ కమిటీ—ప్రత్యేక బడ్జెట్ వగైరాలు నోళాల్‌సేల్‌గా రద్దు కావాలి. యీవిధానాన్నిఅంగీకరించనిచో— వెనుకబడినప్రాంతాలు రాష్ట్రంలో ఏర్పడుతున్నా — నిరుద్యోగులు రాష్ట్రంలో ఏమూలవున్నా — ఆర్థిక పునాదిపై వారికి కావలసినన్ని సదుపాయాలు రక్షణలు కలిగించవచ్చు. సోషలిజానికి అది పునాది అవుతుంది. ఇది ఆమలు జరగడానికి ప్రభుత్వానికి సోషలిజంపై నమ్మకంవుండాలి దాన్ని నిజమైనట్టుగా తాహతూ వుండాలి.

లేదనుకున్నారా—తక్షణంవిభజనచేయండి కుతంత్రాలలో ముటా సర్దుబాట్లతో పరిస్థితి తాత్కాలికంగా అదుపులోకి రావచ్చేమో కాని తిరిగి ఉవ్వెత్తుగా ఎప్పుడయినాతప్పదు 1969లో పరిష్కారమన్నారు. ఇది 1972 తిరిగి వాయిదా 1974కు అంటే 1974 కు విభజనను వాయిదా వెయ్యటమే అవుతుంది. కావున రాష్ట్రం నిరంతా ఒకేపాలసీ ఒకే విధానం ఉపసరించడమా—లేక విభజించి యీ సమస్య తిరిగితలఎత్తకుండా చూడడమా అనేది మనపై ఇంకేమీచేసినా ఆతుకులబొంత పరిష్కారం కావచ్చును. ఉగాండాలో ఆచియా వాసులకు అక్క లేదని విలపించే పాలకులకు—హైదరాబాదులోఆంధ్రులఅగచాట్లు కనిపించవుకాబోలు!

— జి. సి. కొండయ్య

మాఊరిసమస్య

కళాశాల పక్కన పాయిఖానా

మా కాలేజి, కాకరపర్తి భావనారాయణ కళాశాల, పక్కనే పబ్లిక్ లెట్రిన్ ఒకటి ఉంది. దీనివలన మాకు భరించరాని దుర్వాసన. దీనిని బాగు చెయించాలి, లేదా బదిలీ చెయించాలి.

సంకా శ్రీనివాసరావు, బి. ఎస్. సి. మొదటం. సి. బి. ఎమ్. కాలేజి, విజయవాడ—1.

మాల్కాపురం కొరత

తాండూరు హైదరాబాదు జిల్లాలో ఉంది. ఇది రాతి పరిశ్రమకి పేరు పొందినది. ఈ పరిశ్రమతో పనిచేసే వారు ఎందరో మా ఊరిలో ఉన్నారు. వారికి తిండిగింజల సరఫరా సరిగ్గా లేదు. ఇదే మాఊరి సమస్య.

ఎం. డి. పాషామియా, తాండూరు తాలూకా, మాల్కాపురం గ్రామం, హైదరాబాదు జి.

అరటిక్కెట్టు కైకరం

(10 రూ. బహుమతి పొందిన లేఖ)

తాడేపల్లిగూడెంనుంచి కైకరానికి అరటిక్కెట్టు ఇవ్వమంటే తా. గూ. రయిల్వే అధికారులు అవి 'స్టాకు' లేవంటున్నారు; అందుచేత, కొందరు ప్రయాణికులు 50 పయిసలిచ్చి పూర్తి టిక్కెట్టునే కొంటున్నారు.

కైకరం ఊరివారి కిటోక పయిస్యం.

అచ్చిరెడ్డి, వల్లభరావు, ప. గో. జి. కైకరం.

దూషణ సమస్య

భారతరత్న, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారిని మా ఊరిలో కొందరు దూషిస్తూ ఉంటే, అభిమానంకల కొందరు ఆత్మహత్యకి ఒడిగడుతున్నారు. ఇది మాఊరి సమస్య అనవచ్చు.

వి. చలపతి, ఇప్పాపురం, కవిటిపోస్టు, శ్రీకా. జి.

ఎరువుల కంపు

విశాఖపట్నం ఊరిమధ్య ఎరువులు నిలవచేసే గోడవునులు కొన్ని ఉన్నాయి. వీటిలోనుంచి వచ్చే చెడు వాసన ఆరోగ్యానికి హానికరంగా ఉంటున్నది. ఎరువుల నిలవ ఊరి బయటికి మార్చాలి.

గాడేపల్లి ప్రభాకరశాస్త్రి, విశాఖపట్నం 4. 45—38—10, జగన్నాథపురం, 530004.



ర్యాలి

తెలుగు దేశంలో అపూర్వమూ, అవర్ణమూ అయిన దేవాలయ శిల్పానికి పోరుపడినది ర్యాలి గ్రామంలోని మోహినీ, కేశవస్వామి దేవాలయం. ఈ గ్రామం తూర్పు గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరానికి దక్షిణంగా 15 మైళ్ళ దూరాన ఉన్నది. ఉభయగోదావరీ మధ్యంలో వసిష్ఠతీరాన ఉన్నందువల్ల ఇది పరమ పవిత్రమైనదిగా భావించబడుతూ ఉన్నది.

దేవదానవులు సముద్రాన్ని మథించి అమృతాన్ని సంపాదించారు. దాన్ని దేవతలే తీసుకోదలచారు. అప్పుడు రాక్షసులకూ, దేవతలకూ వివాదం జరిగింది. రాక్షసులు అమృతపానం చేస్తే, యిక వాళ్ళను జయించే వారు ఉండరు. అట్టిచిక్కు సమయంలో విష్ణువు మోహినీ అవతారం యెత్తి, రాక్షసులను మోహింపజేసి, ఆ అమృతాన్ని దేవతలకే పంచిపెట్టడం జరిగింది. ఆ మోహినీ రూపాన్ని చూచి ముగ్ధుడైన శివుణ్ణి పరిహసించడంకోసం విష్ణువు చాలా దూరం పరిగెత్తాడు. అప్పుడు శ్రమవల్ల అతని నుదుటినుంచి రాలిన చెమటబిందువువల్ల ఇక్కడ పుష్కరిణీతీర్థంఏర్పడిందట. చెమట బిందువు రాలడంవల్ల ఈ ప్రదేశం 'రాలి' అయి క్రమంగా ఇప్పుడు 'ర్యాలి'గా మారిపోయిందట!

భగవంతుని మోహినీరూపానికి దేవాలయం ఇక్కడ మాత్రమే ఉన్నట్లు కానవస్తుంది. విగ్రహానికి ముందువైపు శంఖు చక్ర గదాధారియైన విష్ణుదేవుని రూపము ఉన్నది. వెనుకవైపు మోహినీరూపము కానవస్తుంది. శిల్పం చాలా అద్భుతమైనది. శివుడు పశ్చిమాభిముఖంగా ఉన్నాడు.

ఇక్కడి విగ్రహం సాలగ్రామ శిలచే నిర్మించబడింది, ఇందలి శిల్ప నిర్మాణ కౌశలం ఆంధ్రదేశంలో మరెక్కడా కానరాదు; ఆంధ్రదేశం లోనే కాదు—భారతదేశంలో మరెక్కడా కూడా కానరాదనిన్నీ చెప్తారు.

అభ్యుదయ గండడని ప్రసిద్ధి వహించిన ఒక చోళవంశీయ చక్రవర్తి ఇక్కడ ఈ ఆలయనిర్మాణాన్ని, శిల్పసౌభాగ్య విలసితమైన విగ్రహప్రతిష్ఠనూ చేసినట్లు తెలుస్తున్నది.

అర్ధనారీశ్వరుడు ఉలదే శైవక్షేత్రాలు ప్రసిద్ధాలు. ఇది అర్ధనారీ విష్ణురూపంలో ఉన్న మోహినీ కేశవస్వామిగలవిష్ణుక్షేత్రమని తెలుసుకొనవలె.

—బులుసు వేంకటరమణయ్య.

మన పుణ్యస్థలాలు

దినఘలం

జ. సం. 1894 కార్తిక మాసం 24
15—11—1972 బుధవారం

సూతన వ్యవహారాలకు

నవంబరు 15 బుధవారం— తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 16 గురువారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు

నవంబరు 15 బుధవారం— తిథి మంచిదికాదు. నక్షత్రం సామాన్యం. (మరణ యోగం మంచిది.) 16 గురువారం— తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (మృత్యు యోగం మంచిది కాదు.)

మేషం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సహనముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యంబాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాటివారిలో గౌరవం బాగుంటుంది. దైవ కార్యాలు నిరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం:— గతి పరుకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. అనుకోని డబ్బు సమయానికి అందుతుంది. మీరోజు కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆర్ద్రా నక్షత్ర జాతకులకుమాత్రం బాగుండదు.

కర్కాటకం:—లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త చేయుట వలన తగదు. ఆరోగ్యం బాగుండదు. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం:—ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగానెరవేరగలదు. ఉద్యోగంలో గౌరవ ప్రాప్తులు బాగుంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— కొన్ని వ్యవహారాల్లో మీరు అటు కొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. హస్త నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల:—మీకు ముందుంది లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి కానవస్తుంది. మీరోజు కాలక్షేపాల్లో పాల్గొంటారు. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృశ్చికం:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగ ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం:— సమయానికి బోడో ఎవరివద్ద డబ్బు చేతికి అందదు. కుటుంబ వ్యవహారాలు జాగుంటాయి. ప్రయోజనం గల పరిణయాలు యేర్పడతాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం:—అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన వార్తలు వస్తాయి. వ్యాపారంలో ఆదాయం పరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం అభివృద్ధి. ఆరోగ్యం బాగుంటుంది. శతభిషా నక్షత్ర జాతకులుజాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం:—ఈ దినం మీ కార్యక్రమాల్లో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. రేవతీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—మహేష్.

బాంగ్లాదేశ్ భారం

ఆర్యా,

కేంద్రప్రభుత్వమువారు బాంగ్లా సమస్య వచ్చినప్పటినుండి రిలీఫ్ స్టాంపులను పోస్టల్ ఆర్టికల్స్‌మీద, సినిమా టిక్కెట్ల మీద సర్‌చార్జీని ప్రవేశపెట్టి నివారణ విధిని సమకూర్చుచున్నది. శరణార్థులందరూ వెళ్ళినా ప్రభుత్వంవారు వీనిని తొలగించలేదు. ఇది గమనార్హనీయము.

కాని, మెలుకువతో, ప్రభుత్వమువారు దీనిని "నిరుద్యోగ భృతి నిధి"గానో లేక "కరువు నివారణనిధి" గానో లేక "వరద బాధితనిధి" లేక "అగ్నిబాధిత నిధి" గానో మార్చుతూ కార్యక్రమాలు అమలు జరుపుతున్నట్లయితే యన్నో సమస్యలు సమసిపోతాయి. కావున యిలాంటి పథకాలను ప్రభుత్వం చేపట్టితే దేశము సుస్థిమంగా ముందుకు సాగగలదని నా అభిప్రాయం.

(బిల్లుపాడు) జి. రమణయ్య.

నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ ఉద్యోగుల తొలగింపు

ఆర్యా, 1967 సం.లో సాగర్ ప్రాజెక్టు యింజనీరింగ్ సిబ్బందిని వేలకు వేలుగా తొలగించడం జరిగింది! వారిలో ఎంతోమంది యిప్పటికీ వుద్యోగాలు లభించక, జీవనోపాధిని కోల్పోయి మరుగున పడి వున్నారు. 67 సం. నుండి 72 సం.లోపు కూడా కుడికాల్వల ఉద్యోగులను అక్కడక్కడ కొంతమందిని తొలగించారు. ప్రభుత్వం వారు కుడికాల్వల నిధులలో కోత విధించి పండువలన సాగర్ జలాలపై ఆశలు పెంచుకొని కలలు కంటున్న ఒంగోలు, గుంటూరు జిల్లాల ప్రజలు యిప్పటికే నిరాశచెందారు. నిరుద్యోగ సమస్య నివారణ పథకాలను కేంద్ర ప్రభుత్వం అరచేతలు నొక్కుంటే, రాష్ట్ర ప్రభుత్వం యింజనీరింగ్ సిబ్బందిని ఎప్పటికప్పుడు అవిధంగా తొలగిస్తూపోతే యిక క్రొత్తవారికి అవకాశమే లేదనుకోవాలి. ప్రత్యేకించి సాగర్ ప్రాజెక్టులో, కుడికాల్వ యింజనీరింగ్ వుద్యోగులు ఎప్పుడూ రిట్రెంచ్‌మెంటుకు ఎదురుకొంటూ, సర్వీసులను కోల్పోతూ, తరిగి వుద్యోగాలు లభించక, జీవనోపాధికి వేరే మార్గాలు లేక అలమటిస్తున్నారు. పైగా యిప్పుడు అందరూ ఒకే జాతి—వారిలో జాతిగా ఎక్కువ తక్కువలు లేవని గుర్తించాలి. దీనికి గీటురాయి ముల్కీ నిబంధనలు రీజనల్ కమిటీ—ప్రత్యేక బడ్జెట్ వగైరాలు నోళాల్‌సేల్‌గా రద్దు కావాలి. యీవిధానాన్నిఅంగీకరించనిచో— వెనుకబడినప్రాంతాలు రాష్ట్రంలో ఏర్పడుతున్నా — నిరుద్యోగులు రాష్ట్రంలో ఏమూలవున్నా — ఆర్థిక పునాదిపై వారికి కావలసినన్ని సదుపాయాలు రక్షణలు కలిగించవచ్చు. సోషలిజానికి అది పునాది అవుతుంది. ఇది అమలు జరగడానికి ప్రభుత్వానికి సోషలిజంపై నమ్మకంవుండాలి దాన్ని నిజమైనట్టుగా తాహతూ వుండాలి.

లేదనుకున్నారా—తక్షణంవిభజనచేయండి కుతంత్రాలలో ముటా సర్దుబాట్లతో పరిస్థితి తాత్కాలికంగా అదుపులోకి రావచ్చేమో కాని తిరిగి ఉవ్వెత్తుగా ఎప్పుడయినాతప్పదు 1969లో పరిష్కారమన్నారు. ఇది 1972 తిరిగి వాయిదా 1974కు అంటే 1974 కు విభజనను వాయిదా వెయ్యటమే అవుతుంది. కావున రాష్ట్రం నిరంతా ఒకేపాలసీ ఒకే విధానం అనుసరించడమా—లేక విభజించి యీ సమస్య తిరిగితలఎత్తకుండా చూడడమా అనేది మనపై ఇంకేమీచేసినా ఆతుకులబొంత పరిష్కారం కావచ్చును. ఉగాండాలో ఆచియా వాసులకు అక్క లేదని విలపించే పాలకులకు—హైదరాబాదులోఆంధ్రులఅగచాట్లు కనిపించవుకాబోలు!

— జి. సి. కొండయ్య

పాఠకులలేఖలు

ఆంధ్రప్రాంతపు ఉద్యోగులకు, విద్యార్థులకు ముల్కీసమస్య గొడ్డలి పెట్టుగా తయారైంది. ముల్కీ చట్టాన్ని ప్రభుత్వంవారు ఉద్యోగుల నెత్తిపై బలవంతంగా రుద్దినట్లయితే ఎంతమంది ఉద్యోగాలను, ఉద్యోగావకాశాలను కోల్పోయి మలమలమాడిపోతారో వూహించలేము. ఇలావుండగా ఈనెలలో యింకా కొంతమంది నాగార్జునసాగర్ కుడికాల్వలు ఇంజనీరింగ్ వుద్యోగులను తొలగించవూరుకోవటం చాలా దారుణమైన విషయం. విజయవాడ కెనాల్స్ సర్కిల్స్‌లను మూసివేయబోతున్నారు. దీనివలన 60 మంది (డ్రాఫ్ట్స్‌మెన్స్, 50 మంది కోటర్స్, 80 మంది యు. డి., యల్. డి. గుమస్తాలు, 25 మంది టి. డి. ఒలు, 100 మంది లష్టెండర్లు (జమాదులు), 20మంది లాటెండర్లు., 150 మంది వర్క్‌చార్జ్‌డ్ హెల్పర్లు ఉద్యోగులు రిట్రెంచ్ చెయ్యబడతారు. ఇప్పటికే కొంతమంది వర్క్‌చార్జ్‌డ్ వుద్యోగస్తులకు రిట్రెంచ్‌మెంటు ఆర్డర్సు యిచ్చారు. యింకా ఈవిధంగా తొలగిస్తూ, సర్వీసులను వృధాచేస్తూ ఎంతోమంది నోటివద్ద అన్నాన్ని తొలగించే బదులు, పై హెల్పర్లగల సర్వీస్ సిబ్బందిని (1) సొమశిల, వంశధార, బలిజిలాదాం పనుల లోగాని (2) రోడ్డు, రవాణా పనుల లోగాని (3) క్రొత్తగా నెట్టబోయే గోదావరి బరేజి సర్కిల్‌లోగాని)4)రూరల్ యింజనీరింగ్ సర్వే శాఖలోగాని(5)విశాఖ ఉక్కుఫ్యాక్టరీ శాఖలోగాని (6)ఇతర యిరిగేషన్, డ్రైనేజి డిపార్టుమెంటులో గాని నియమించితే, వారి సర్వీసు, సంపాదాలు నిలచి, సంరక్షణ, జీవనోపాధి లభిస్తుంది. ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వంవారు ఈ నెలలో త్వరపడి ఉద్యోగులను తొలగించక, పేరే హార్డం అన్నేసింది, రిట్రెంచ్‌మెంటు ఆర్డర్స్‌ను ఆపివేసి, వెంటనే తగిన వుత్తర్వులు జారీ చెయ్యవలెనని, ఉద్యోగులపై దయవుంచి వారిని రక్షించాలని ప్రార్థిస్తున్నాను.

దాచర్ల వెంకటేశ్వరరావు ఎల్. సి. ఇ. ఎల్. ఎమ్. ఇ. కన్సీవరు,
ఒంగోలు తాత్కాలికపు ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం, ఒంగోలు.

లేఖలలో అంశాలు

ముల్కీ నిబంధనలని గురించి సుప్రీమ్ కోర్టు ఇటీవలే ఇచ్చిన తీర్పు వల్ల ఏర్పడిన పరిస్థితుల మీద పాఠకులు రాస్తున్న ఉత్తరాలన్నిటిని యథాతథంగా వెయ్యలేము కనుక వీలయినన్ని లేఖలలోని ప్రధానాంశాలు ఈ క్రింద యిస్తున్నాము)

కటికిరెడ్డి కనకలింగేశ్వరరావు,
విశాఖపట్నం.

—ముల్కీ సమస్య ఉద్యమంలో విద్యార్థులు పాల్గొనవ రాదనటం సరికాదు. ఈ సమస్య వారి భవిష్యత్తుకి సంబంధించినది. న్యాయం చేకూర్చమని ముఖ్యమంత్రినీ, ప్రధాన మంత్రినీ కోరుతున్నారు.

కరెళ్ల వెంకటరత్నం,
అధ్యక్షులు,
యూత్ అసోసియేషన్,
దుమ్మగూడెం.

—సుప్రీంకోర్టు తీర్పు అమలు జరిపితే ప్రస్తుతం హైదరాబాదు రాష్ట్రంలో భాగంగా ఉంటున్న గుల్బర్గా, రాయచూరు జిల్లాలలోని కన్నడ భాష మాట్లాడే ముల్కీలకీ, నుహారాష్ట్రలోని మరాటీ భాష మాట్లాడే ముల్కీలకీ ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణాలో ఉద్యోగాలకి అర్హత ఉంటుంది. తమ స్వంత రాజధానిలో ఆంధ్రులకి ఈ హక్కు ఉండదు. శాంతియుత వాతావరణంలో సకాలంలో నిర్ణయానికి రావలసిన బాధ్యత ఇరు ప్రాంతాల వారి పయినా, బాధ్యత గల నాయకుల మీదా ఉంది.

జి. కె. సత్యం,
తాడేపల్లిగూడెం.

—సమయ్య ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనలని వివరించవచ్చు.

ఎస్. వి. నాయుడు,
కార్యదర్శి,
(సెంట్స్ యూనియన్,
నెల్లగొండ (ప. గో. జి.)

—వార్తలు అయోమయంగా ఉంటున్నాయి. ముల్కీ నిబంధనలని అమలు పరచమని ఉత్తరాలు పంపారీ అయినట్లు ఎన్. టి. రా. నాయకులు అంటున్నారు. ఇది నిజమేనా?

రెండవ శ్రేణి పౌరులుగా ఉండే బదులు ఆంధ్రులు విడిపోవటం మేలు.

మతిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి,
వ్యవస్థాపకుడు, తెలుగుసేవ,
లింగవరం (కృ. జి.)

—తెలుగువారి రాజధానిలో ఉర్దూకే ప్రాముఖ్యత అధికంగా ఉంటున్నది. మాతృభాష ఆంధ్ర, తెలంగాణా వారి మధ్య సుప్రద్భావాన్ని నెలకొల్పలేక పోయింది. ఇంగ్లీషు, ఉర్దూ ఈ రెండు భాషలూ సమయ్యకతకి అవరోధాలు.

మునర్స రమణప్ప,
బొబ్బిలి.

—తెలంగాణాలో, రాజధానిలో "నాన్ ముల్కీ వెల్లిపో" అనే పోస్టర్లు ఉన్నప్పుడు 'సమగ్రవాదులు' ఏమి చేస్తున్నట్లు? ఆంధ్రులని ప్రశాంతంగా ఉండమని చెప్పినప్పుడు వారికి ఏమి సంరక్షణ ఇస్తున్నారో చెప్పటం బాగుంటుంది.

ఆంధ్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు జాగ్రత్తగా ఉండాలి.

ఈ. ఈశ్వరి ప్రేమశంకర్,
హైదరాబాద్.

—తెలంగాణావారి మాతృభాష తెలుగే అయినా వారు ఆంధ్రులమని చెప్పుకోరు. కొందరు రాజకీయవాదులు తమ స్వలాభం కోసం సమయ్య వాదాన్ని చాటుతున్నారు.

ఉద్యోగాలు, సీట్లు, బడ్జెట్టు— అన్నీ వేరయినప్పుడు సమయ్య రాష్ట్రం అవటంలో అర్థంలేదు.

వదేళ్ల తరువాత తెలంగాణా ఉద్యమం మళ్లీ వస్తే ఆంధ్రుల గతి ఏమిటి?

కె. బస

EDUCATIONAL

అకౌంటెంట్ కండి. నెలకు రు. 20 వంతున 6 నెలలు పోస్టల్ ట్యూషన్ బ్యాచిలర్ ఆఫ్ అకౌంట్సు B.A.C.E.I.) డిప్లొమా (ప్రాస్పెక్టస్ & మొదటి పాఠము ఉచితము. ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి,
Central Educational Institute, 7/14, Daryaganj, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు రహదారు మరియు భవనముల శాఖ
సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.
టెండరు నోటీసు
నం. 11422 D1/72/తేది28.10.72
టెండరు నోటీసు నంబరు 6/72—73
తేది 15—7—72 నకుగాను సవరణ

ఈక్రింద కనపరచిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 31—10—72 నుండి 30—11—72 తేదికి పొడిగించడమైనది.

1. పూతలపేట వాయుడుపేట రోడ్డు అభివృద్ధిచేయు పథకము క్రింద కి. మీ 64/1—2కాజాలను అభివృద్ధిచేయుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 21—11—72 సాయంత్రము 5 గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది 23—11—72 నుండి 25—11—72 వరకు ఆఫీసు పని చేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా:—ఇతర నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

(సం) సయ్యదీ బాదీ షా మొహిద్దిన్
సూపరింటెండింగు ఇంజనీరు,
(ప్రజా పనులు (రహదార్లు మరియు భవనముల శాఖ) నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు రహదార్లు మరియు భవనముల శాఖ
సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.
సవరణ నోటీసు
నెం. 11422/D1/72 తేది28.10.72
టెండరు నోటీసు నంబరు 8/72—73
తేది: 27—9—72 నకుగాను సవరణ.

ఈక్రింద కనపరచిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువుతేది 31—10—72 నుండి 30—11—72 తేదికి పొడిగించడమైనది.

వరుస నంబరు	పనియొక్క పేరు
1.	ఒంగోలునందలి పారిశ్రామికవాడలో స్వయం ఉపాధి కల్పన ఉద్యోగస్తులకు షెడ్లు నిర్మాణమునకుగాను ట్యూబులర్ ట్రస్సులు సప్లై చేయుట మరియు బిగించుట.
2.	ఒంగోలులో పారిశ్రామికవాడలోస్వయం ఉపాధి కల్పన ఉద్యోగస్తులకు షెడ్లు నిర్మాణమునకుగాను సివిలు పనిచేయుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 21—11—72 సాయంత్రము 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది: 23—11—72 నుండి 25.11.72 వరకు ఆఫీసు పని చేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

(సం) సయ్యదీ బాదీ షా మొహిద్దిన్
సూపరింటెండింగు ఇంజనీరు,
(ప్రజాపనులు (రహదార్లు మరియు భవనముల శాఖ) నెల్లూరుసర్కిలు,నెల్లూరు.

తెల్లవెంట్రుకలుండవు

పోయడం మాట ఖచ్చితం లేదు. కానీ మా "జస్ట్ రంజన్" ఆయుర్వేదిక్ హెర్బల్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను వల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు వల్లనిగామార్చి, అటుపైన వల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co., (V.N.)
P. O. Katri Sarai (Gaya)

చలనచిత్ర వార్తలు

అక్కినేని, షావుకారు చిత్రం

చాల కాలం తర్వాత అక్కినేని నాగేశ్వరరావు, షావుకారు జానకి కలసి ఒక చిత్రంలో నటిస్తున్నారు. ఉమా ప్రొడక్షన్స్ నిర్మించే యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. నిర్మాత ఎన్. ఎన్. భట్. ఈ చిత్రానికి అవసరార్థ సంపిటీదారులు

'తాత—మనవడు' లో
రేణుక సత్యనారాయణ.

అనంత లక్ష్మికి అక్కినేని అంగీకారం

'కాంభోజరాజ కథ' చిత్రాన్ని నిర్మించిన భాస్కరరావుకు అక్కినేని నాగేశ్వరరావు హీరోగా నటించడానికి తన అంగీకారాన్ని తెలిపారు. అనంతలక్ష్మి బ్యానర్‌లో యీ చిత్రం నిర్మితమవుతుంది.

"బడిపంతులు" 23 న వస్తారు

నటరత్న ఎన్టీరామారావు అపూర్వంగా నటించిన 'బడిపంతులు' కోసం ప్రేక్షకులు వువ్విళ్లూరుతున్నారు. ఈనెల 23వ పూర్ణా పిక్చర్స్ ద్వారా 'బడిపంతులు' వస్తున్నారు. ఆయన సహధర్మచారిణిగా అంజలీదేవి నటించింది. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు మాటలను, మహదేవన్ సంగీతాన్ని, కె. ఎస్. ప్రసాద్ కాయము చేసట్టారు. పి. పేరాజు నిర్మించిన యీ చిత్రానికి పి. చంద్రశేఖర్ రెడ్డి దర్శకుడు.

డి. వి. ఎస్. లో జముల

ప్రముఖ నిర్మాత డి. వి. ఎస్. రాజు వచ్చే జనవరి నుండి కొత్త చిత్రం షూటింగ్ ప్రారంభిస్తారని పాటకులకు తెలుపుతూ, అందులో రామారావు నాయక పాత్రను పోషిస్తున్నారని వ్రాశాడు. ఈ చిత్రంలో వాయికగా జమున నటిస్తుంది. మాటలను సౌదుకూరి జాన్సన్ వ్రాస్తున్నారు. సి. ఎస్ రావ్ దర్శకుడు. విజయా విడుదల.

16 న మరపురానితల్లి

నిజయా పంపిణీ సంస్థ విడుదల చేస్తున్న చిత్రం 'మరపురాని తల్లి' యీనెల 16వ ఆంధ్రదేశంలో సాన్నాల్కరిస్తుంది. వాణీశ్రీ మరువలేని విధంగా మరపురాని తల్లి పాత్రను పోషించింది. నాయకుడిగా కృష్ణ నటించాడు. సురోక ముఖ్య భూమికను లక్ష్మీ ధరించింది. కేశవ జయరాం నిర్మించిన యీ చిత్రానికి డి. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

సమతచిత్ర రికార్డింగు

నవంబరు 22 న సమత చిత్ర వారి తొలిపాట రికార్డింగు జరుగుతుంది. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీత సారథి. ఆర్. కటార్నీ నిర్వహణలో తయారయ్యే యీ చిత్రంలో శోభన్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. తండ్రి, కొడుకు ఆయనే. కథా నాయికగా శారద నటిస్తుంది. స్క్రీన్‌ప్లే దర్శకత్వాన్ని కె. ఎస్. ప్రకాశరావు నిర్వహిస్తారు. మాటలను ఆదివిష్ణు వ్రాశారు. లక్ష్మీ విడుదల.

తమిళ ప్రేమనగర్ సాధన

'వసంత మాళిగై' చిత్రం మద్రాసు సిటీలో ఆరవ వారం కూడా క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నిండి యుంది. ఇప్పటికీ ఏ చిత్రం నిర్మాతలకు దీనంత పేరును తెచ్చిపెట్టలేదట. నిర్మాత రామానాయుడు అదృష్ట జాతకుడు.

శ్రీనివాస

'మంత్రి ముని స్వామి హామీ'

ప్రస్తుత సంక్షోభంపై ఆంధ్ర మంత్రుల అప్రమత్తత

(స్వకీయ విలేఖరి)

జగ్గయ్యపేట, నవంబరు 14: ప్రస్తుత సంక్షోభం గురించి ఆంధ్ర మంత్రులు అప్రమత్తతతో ఉన్నారనీ, మంత్రులు రాజీనామా చేయాలనే వాదం సరికాదనీ, మనం ప్రభుత్వంలో ఉన్నప్పుడే ఏదయినా సాధించుకోగలమనీ రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ దామోదరం మునిస్వామి చెప్పారు.

శ్రీ మునిస్వామి నిన్న సాయంకాలం ఇక్కడ మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ, ఆంధ్ర సంస్కృతికి, ఆంధ్ర గౌరవానికి భంగం రానీయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పత్రికలలో వస్తున్న వార్తలు కొన్ని సందర్భాలలో యదార్థమే అయినా, తరచు పరిస్థితిని పత్రికలు కొంత అతిశయోక్తిగా చెప్పడం కలదన్నారు.

ఉభయ ప్రాంతాలకు న్యాయం జరిగే విధంగా పరిష్కారాన్ని సాధించడానికి మన నాయకులు. కృషి చేస్తున్నారనీ, సహనంతో వేచి ఉండవలసిందనీ ఆయన కోరారు.

సభకు శ్రీ ఆర్. బి. కె. శ్రేష్టి అధ్యక్షత వహించారు.

మంత్రికి విద్యార్థుల సూటి ప్రశ్న

విద్యార్థుల తరఫున శ్రీ సయ్యద్ భాషా మంత్రికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రులకు ఎలాంటి అన్యాయం జరిగినా తాము సహించబోమనీ, అవసరమైతే తమ ప్రాణాలనయినా త్యాగం చేయగలమనీ యీ పత్రంలో పేర్కొన్నారు. ఆంధ్ర శాసన సభ్యులకు ఎం. ఎస్. ఎ. పసతి గృహంలో స్థానం లేదన్న వాదాన్ని ప్రస్తావించి, ఇలా జరగడం ఆంధ్ర శాసనసభ్యులకు గాని, ఆంధ్ర మంత్రులకు గాని గౌరవప్రదమైన విషయమా అని అయనను ప్రశ్నించారు.

కడపలో ముఖ్యమంత్రి గడ్డిబొమ్మ దగ్ధం

కడప: కడప రామకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు నేడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గడ్డి బొమ్మను తగులబెట్టారు. ముల్కీనిబంధనల అమలు, సమైక్య రాష్ట్రం పాత్తు లేని విషయమని వారు నినాదాలు చేశారు. (స్వ.వి)

జాప్యంవల్ల ఉభయ ప్రాంతాలలో ఉద్రిక్తత

పంచాయితీరాజ్ మండలి అధ్యక్షుని హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14: ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు వలిగా ఉత్పన్నమైన పరిస్థితిని గూర్చి వాదం చెలరేగటం విచారకరమనీ, ఈ సమస్యను పరిష్కరించడంలో జాప్యంవల్ల రెండు ప్రాంతాలలోనూ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయనీ, అందువల్ల దీనివల్ల సత్వర పరిష్కారం కనుగొనడం అవసరమనీ ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీరాజ సంస్థల మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అన్ని వర్గాలవారికి సంతృప్తికరమైన పరిష్కారాన్ని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి రూపొందించగలిగేందుకు వారియందు విశ్వాసం ఉంచవలసినదిగా దీనితో సంబంధంకల వారందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర సమగ్రతను పరిరక్షిస్తూ సమస్యకు సరళమైన పరిష్కారాన్ని రూపొందించి, దానికి చట్ట రూపం ఇవ్వగలిగింది కేంద్రప్రభుత్వం మాత్రమే. సంతృప్తికరమైన పరిష్కార సాధనకు అనువుగా శాంతి సాధనకు అనువుగా శాంతియుతమైన వాతావరణాన్ని సృష్టించవలసిన కర్తవ్యం అందరిమీద ఉన్నది. అందువల్ల పరిస్థితిని త్వరితరం చేసే చర్యలకు పాల్పడవద్దని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు, ప్రత్యేకించి యువజనులకు, విద్యార్థులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని కూడా ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రమంత్రులపై ఖరీ: టి.కె.ఆర్. శర్మ విమర్శ

ముల్కీ సమస్యపై ఉప ముఖ్యమంత్రి నాయకత్వాన ఆంధ్ర మంత్రులు చేసిన ప్రకటన అత్యంత బాధ్యతారహితమైనదనీ, బాధ్యతగల మంత్రులు రాష్ట్రంలో శాంతి పరిరక్షణకు ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనే బదులు ఆంధ్ర ప్రాంతంలో ఉద్రిక్తతను రెచ్చగొట్టగల ప్రకటన చేయడం గర్హనీయమనీ మాజీ శాసనసభ్యుడు రాయలసీమ మహాసభ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ టి. కె. ఆర్. శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

"ఆంధ్రుల హక్కులను రక్షిస్తున్నవారులుగా కనిపించడానికి ప్రయత్నిస్తున్న ఈ నాయకుల నిజాయతీని గూర్చి ఆంధ్ర ప్రజలకు ఎలాంటి భ్రాంతులు లేవు. ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. బసిరెడ్డి, శ్రీ పి. సుబ్బరాయుడు బాగా వెనుకబడి ఉన్న రాయలసీమ ప్రాంతానికి చెందినవారు. రాయలసీమ నిర్లక్ష్యం చేయబడుతున్నప్పటికీ వీరు పల్లెత్తుమాట అనలేకపోయారు. రెండు సంవత్సరాలుగా మంత్రులుగా ఉంటున్నప్పటికీ కుంటుపడిన శ్రీశైలం ప్రాజెక్టుకు అదనపు కేటాయింపు సంపాదించలేకపోయారు.

ఈ సమస్యను బాగా పరిశీలించి రాష్ట్రంలోని కార్మికుల, దళిత ప్రజల శ్రేయస్సుకు అనుగుణమైన పరిష్కారం కనుగొనవలసిందిగా ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీ శర్మ తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మహదేవసింగ్ చతుస్సూత్ర పథకం

సమగ్ర ఆంధ్రప్రదేశ్ కొనసాగాలని ఆంధ్ర నాయకులు, కేంద్రప్రభుత్వం అదుర్దా పడుతున్నట్లయితే ఈ దిగువ చతుస్సూత్ర పథకాన్ని అమలు చేయాలని ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పథకం వివరాలు : మునిసిపల్ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, విద్యుచ్ఛక్తి బోర్డు వంటి పాక్షిక ప్రభుత్వ సంస్థలు సహా అన్ని స్థాయిలలోనూ సర్వీసులను ప్రాంతీయీకరించాలి, ఉమ్మడి కార్యాలయాలలో 60:40 నిష్పత్తిలో ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణా ఉద్యోగులు కోరినంత రాలం రక్షణలు కొనసాగాలి. బహిర్గత పైదరాబాదులో తెలంగాణా ప్రాంతంలో భాగంగా గుర్తించాలి.

"తెలంగాణా ఉద్యోగులకు, విద్యార్థులకు తెలంగాణా మంత్రుల హయాంలో రక్షణ ఉన్నట్లు ప్రస్తుతానికి కనిపిస్తున్నా, కేంద్రం నుంచి, ఆంధ్ర నాయకుల నుంచి వచ్చే ఒత్తిడికి వీరు లొంగిపోవచ్చునన్న భయం కూడా ఉన్నది. అందువల్ల తెలంగాణా ప్రజల, ఉద్యోగుల హక్కులకు భంగం కలిగితే తాము సామూహికంగా తమ పదవులకు రాజీనామా చేయగలమని తెలంగాణా మంత్రులు బహిరంగ ప్రకటన చేయాలి"

ఆంధ్రప్రదేశ్ సమైక్యతావాదుల విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 14: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికీ, నిరుద్యోగ సమస్యరూపు మాపడానికి పెద్దమనుష్యుల ఒప్పందం ప్రాతిపదికగా సమగ్ర పథకం వెంటనే రూపొందించి రాష్ట్ర సమగ్రతకు భంగం రాకుండా కేంద్ర ప్రభుత్వం ముల్కీ సమస్యను తగు విధంగా పరిష్కరించాలని గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీ వ్యాయదర్శి శ్రీ ఎ. మల్లారెడ్డి జిల్లాకాంగ్రెసు పోషిలిస్టు పోరం కన్వీనర్ శ్రీ ఎ. వి. రావు, శ్రీ జి. గంగాధరరావు (జిల్లా కమ్యూనిస్టు సమితి), శ్రీ కె. సత్యనారాయణ (మార్క్సిస్టు) శ్రీ కనుపర్తి నాగయ్య (ఎ. పి. టి. యు. సి. డిప్యాక్టులు) శ్రీ జి. వి. ఆంజనేయశర్మ (బి. ఎస్. టి. యు. సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు) శ్రీ కె. వెంకటేశ్వర్లు (సి. ఐ. టి. యు. కార్యదర్శి) ఒక సంయుక్త ప్రకటనలో కోరుతున్నారు.

విద్యార్థులు, యువజనులు, ఉద్యోగుల్ల రాష్ట్ర ప్రగతికే తమ శక్తి యుక్తులన్ని కేంద్రీకరించాలని, ప్రాంతీయ దురభిమానాలకు లోనుగాకుండా ముల్కీ సమస్యను ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరులో 26వ తేదీన జరుగుఆంధ్ర ప్రదేశ్ సమైక్యతా సభకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

గన్నవరం, నవంబరు 14 : కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలోని పిరవల్లి విద్యార్థులు ముల్కీ నిబంధనలకు నిరసనగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.

ఈ విద్యార్థులు కాకినాడ—తిరుపతి ప్యాసింజర్ రైలును 1.45 నిముషాలపాటు నిలిపివేశారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను పూతలే గింపుజరిపి దహనం చేశారు.

సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిధిలో ముల్కీ సమస్య పరిష్కారానికి, తాసిల్దార్ స్థాయి వరకు గల అన్ని పదవులలో ఆయా ప్రాంతాల వారిని నియమించాలని, హైదరాబాద్ నగరంలోని సెక్రటేరియట్, డైరెక్టరేట్ కార్యాలయాలలో జనాభా ప్రాతిపదికపై 2:1 నిష్పత్తిలో ఆంధ్ర—తెలంగాణా వారికి ఉద్యోగాలివ్వాలని, హైదరాబాద్ నగరంలోని ఆంధ్ర ప్రజల ఉద్యోగం చిన్నలకు, విద్యా సౌకర్యాలను కల్పించాలని, ముల్కీ సమస్యను ఇంకా జాప్యం చేయక పరిష్కరించుటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలని, ఈ నెల పదకొండు, పండ్రెండు తేదీలలో జరిగిన కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సత్తు నాగలింగం అధ్యక్షత వహించారు.

ముల్కీ రద్దుకాని ఎట్టిరాజీని ఆంధ్రులు అంగీకరించరు

శ్రీ సుంకర ప్రకటన: మంత్రులు, శాసనసభ్యులు ఉద్యమానికి నాయకత్వం వహించాలని విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 14 : ముల్కీ నిబంధనలు రద్దుకాని ఎటువంటి రాజీ పరిష్కారానికి ఆంధ్రులు అంగీకరించరన్న విషయం నాయకులు గుర్తించాలి అని హెచ్చరిస్తూ స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ నేడొక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

ఆంధ్రులు తమకున్నదంతా త్యాగంచేసి ద్వితీయశ్రేణి పౌరులుగా జీవించటానికి వారు ధర్మరాజులు కారు. దానకర్ణులు కారు. శిబి చక్రవర్తులు కారు, సర్వసంగ పరిత్యాగులు కారు కనుక విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి దోహదించే నిమిత్తం ఆంధ్ర మంత్రులు, శాసనసభ్యులు మున్నగువారంతా తమ పదవులకు రాజీనామాలుచేసి ప్రజలకు న్యాయం చేకూర్చే పోరాటాన్ని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "రాజోయే కొద్దిరోజులలో ప్రధాన మంత్రి యెట్టి రాజీ పథకాన్ని ప్రకటించినా దాన్ని వెనువెంటనే నిరాకరించటానికి ప్రజలు సిద్ధపడాలి. పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేయాలి. దీనికి ప్రజలలోని అన్ని వర్గాలు సహకరించాలి అని అభ్యర్థిస్తున్నాను. 18, 19 తేదీలలో గుంటూరులో వీటిలో శ్రీరాములు సగరవేదికపై భావికార్యక్రమం నిర్ణయం కాగలదు. వాటికి యావన్మంది హాజరు కావాలి." అని ప్రార్థిస్తున్నాను."

ఆంధ్రమంత్రుల ధైర్యమైన ప్రకటన

శ్రీ ఎ శ్రీరాములు ప్రశంస

విజయవాడ, నవంబరు 14 : ఆంధ్ర ప్రాంత ప్రజలపై నిరంతరంగా అమలు జరుగుతూ వస్తూవున్న దోరణి పట్ల తమ నిస్పృహను వ్యక్తం చేస్తూ ప్రకటన చేసిన ఆంధ్రమంత్రులను అభినందిస్తూ ఎం. ఎల్. ఏ, ఎస్. జి. వో.ల నాయకుడు శ్రీ ఏ. శ్రీరాములు నేడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఆంధ్ర ప్రాంతీయుల అభిప్రాయాన్ని నిష్కర్షగా వ్యక్తం చేసిన యీమంత్రులను ప్రశంసించటానికి మారుగా వారిపై బోలెడు విషం కక్కబడు తున్నది అని ఆయన అన్నారు.

అయితే 1974 దాకా భర్తలన్నీ పుండాలన్న వారి వాదంలో తాను ఏకీభవించలేనని యీ శాసన సభ్యులు అన్నారు. వారు ముల్కీలను వెంటనే రద్దు చేయాలన్న పట్టుదల పట్టాలని కూడా శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. నిజం చేదుగా వుంటుంది. ఆంధ్రమంత్రులు నిజం చెప్పారు. దాన్ని కొందరు మింగలేక పోతున్నారు అని యీ ప్రకటన చివర శ్రీ శ్రీరాములు వ్యాఖ్యానించారు.

కర్నూలు సభ :

పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నడపాలి

కర్నూలు, నవంబరు 14 : ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా పెద్ద ప్రజా ఉద్యమం నడుపవలసిన ఆవశ్యకతను వివిధ కళాశాల విద్యార్థులు, ఉద్యోగుల, యువకుల సభలో అధ్యక్షత వహించిన శ్రీ భట్టరి వివరించారు.

ఆంధ్రుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ తుమ్మలచౌదరి పేర్కొన్నారు. చేరుంరాష్ట్రం ఏర్పాటుకు సమైక్యంగా కృషి చేయాలన్నారు.

ముల్కీ నిబంధనల అమలును తెలంగాణా మంత్రులు విస్పష్టంగా కోరుతున్నారని, ఆంధ్ర మంత్రులు సర్దిష్టమైన వైఖరిని అవలంబించడంలో విఫలులయినారని స్వతంత్ర పార్టీనాయకుడు శ్రీ ఎం.ఎస్. పిరాచారి పేర్కొన్నారు. ఆంధ్రులను అణగద్రొక్కే వైఖరి, నడతిర్చుకునే వైఖరి ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

గుంటూరులో ఈ నెల 18, 19 తేదీలలో జరిగే ప్రత్యేక ఆంధ్ర మహాసభకు హాజరు కావలసిందిగా రాయలసీమ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ముల్కీ నిధంధనలు పూర్తిగా రద్దుచేసే వరకు కూడా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయే వరకు ఆందోళన కొనసాగుతుందని కిసాన్ నాయకుడు శ్రీ పి. సాంబయ్య చెప్పారు. మధ్యేమార్గం కోరే ఆంధ్ర మంత్రులు రాజీనామా చేసి ఎన్నికలకు నిలబడాలని విద్యార్థి నాయకుడు శ్రీ సాంబశివరావు కోరారు.

విద్యార్థి నాయకుడు శ్రీ మార్కండేయ శర్మ స్వాగతం చెప్పారు. శ్రీ రామానుజయ్య కూడా ప్రసంగించారు. (స్వ. వి)

ఉత్తమమైన హస్తకళా నిపుణులకు రు. 2,20,000 లు బహుమతులు

ఉత్తమ హస్తకళ నైపుణ్యానికి యిచ్చే రు. 10,000 లు బహుమతి మరియు భారత స్వాతంత్ర రజతోత్సవ సందర్భముగా (25 సం) ఏర్పాటు చేసిన ప్రత్యేక 1000 రూ. నగదు బహుమతి పోటీలకు ఎంట్రీలు స్వీకరించడానికి గడువు 31 డిసెంబరు 1972 వరకు పొడిగించబడినది.

ఈ పోటీకి ప్రస్తుతం అన్ని ఎంట్రీలను ఆఫీసర్ యిన్‌చార్జి, హాండీక్రాఫ్ట్స్ సోర్స్, ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డు, పాట్నాబిహవుస్, క్యానింగ్ లేన్, న్యూఢిల్లీ—1 అనే చిరునామాకు పై తెలిసిన తేదీలోపు పంపవచ్చును.

ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డు.
davp. 72/371

తల నొప్పా? అనాసిన్
నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



'అనాసిన్ తల నొప్పులను చప్పున తగ్గిస్తుంది", అని గట్టిగా చెబుతున్నారు శ్రీ ఎస్. ఎన్. ఎస్. రావు ఒక బొంబాయి ఆఫీసరు. "నేను ఎల్లప్పుడూ నా జేబు పెట్టెలో ఒక బిళ్ళల పట్టీ ఉంచుకుంటాను".

బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువమంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలనే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రదించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి
Regd User of TM: Geoffrey Manners & Co., Ltd.
4 నిదానంగా పని చేస్తుంది

ఉచితం లెదర్ కేస్!
ఉచితం బ్యాటరీ!
ఉచితం లైసెన్స్!
ఫిలిప్స్ ఫండుగ కానుక*
పొందటానికి కొనండి
తాజా ఫిలెటినా
2 బ్యాండ్లు, రు. 177/- (ఎక్సైజుతో సహా. ఇతర పన్నులు అదనం.)
* 30 నవంబరు '72 వరకే ఈ అవకాశం లభిస్తుంది.

ఫిలిప్స్
ఫిలిప్స్ స్వరం, శ్రేష్ఠ స్వరం
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
CMPR-249-273 Tel



ఈ దిగువ కేంద్రములలో రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం

జైహింద్ టాకీస్ ... విజయవాడ
బాలాజీ టాకీస్ ... గుడివాడ
వెంకటేశ్వరటాకీస్ ... ఏలూరు
విజయాటాకీస్ ... రాజమండ్రి
ప్యాలెస్ టాకీస్ ... కాకినాడ
వెంకటేశ్వర టాకీస్ ... విజయనగరం
లీలామహల్ ... విశాఖపట్నం
నాజ్ అప్సర ... గుంటూరు
వెంకటేశ్వర టాకీస్ ... తెనాలి
వినాయక సినిమా ... నెల్లూరు
గోవర్ధన్ పిక్చర్ ప్యాలెస్... భీమవరం
రామకృష్ణ థియేటర్... శ్రీకాకుళం
రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్.. అనకాపల్లి
రాజ్ పిక్చర్ ప్యాలెస్ ... నంద్యాల
గీతా థియేటర్ ... గుంతకల్
ఆనంద్ (ఏ.సి.) ... కర్నూలు
శ్రీనివాసపిక్చర్ ప్యాలెస్... కడప
మధుసూధనటాకీస్ ... మదనపల్లి
జ్యోతి టాకీస్ ... తిరుపతి
విజయ టాకీస్ ... తాడేపల్లిగూడెం

18-11 72 నుండి

శాంతి థియేటర్ ... చీరాల
రామాపిక్చర్ ప్యాలెస్ ... అనంతపురం

- త్వరలో -

బృందావన్ టాకీస్ ... నం. దిలీపట్నం
వీరనారాయణటాకీస్ ... తణుకు



ఆంధ్ర యూనివర్శిటీ :

ఓరియంటల్ టైటిల్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 14 : 1972 సెప్టెంబరులో జరిగిన టైటిల్ పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థులు :—

విద్యాప్రవీణ ప్రిలిమినరీ

పూర్తి పరీక్ష :— 344

జనరల్ పార్టు :—61 258 59 347 48 447 52 53 54 634

స్పెషల్ పార్టు :—62 260 308 45 449 56 58 59 771

127—ఎ : నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును.

విద్యాప్రవీణ ఫైనల్

ఫస్ట్‌క్లాస్ :— లేరు.

సెకండ్ క్లాస్ :— లేరు.

థర్డ్‌క్లాస్ :—353 468 69

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :—310 462 776

భాషాప్రవీణ ప్రిలిమినరీ

పూర్తి పరీక్ష :—3 66 67 436 700

మోడరన్ ఇండియన్ లాంగ్వేజి :—4 5 68 69 70 72 73 134 35 313 54 55 74 475 613 14 36 38 39 40 701 04

సంస్కృతం :— 8 12 18 19 21 22 27 75 78 82 89 90 94 132 36 37 38 39 41 43 45 46 66 69 71 72 75 76 77 78 79 80 81 82 83 84 87 89 91 94 95 97 200 03 05 06 12 13 14 15 69 72 73 77 81 314 15 16 19 21 57 58 59 61 62 63 65 79 80 81 93 96 97 424 25 26 27 30 31 40 88 90 92 95 500 03 04 05 07 09 11 16 20 22 25 26 29 30 33 34 641 43 48 57 60 62 63 67 71 77 79 708 09 10 12 13 14 15 16 17 18 19 20 21 21—ఎ 22 24 25 26 29 30 77 91 92 93 96 800 01 03 04 08 10 11 13 14 15.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :—

163 353—ఎ 56 92 474 519—ఎ 676 728 79 94 95 824.

భాషాప్రవీణ ఫైనల్

ఫస్ట్‌క్లాస్ :— లేరు.

సెకండ్‌క్లాస్ :—33 546 50 51 54.

థర్డ్‌క్లాస్ :—100 217 83 327 28 547 733 34.

మోడరన్ ఇండియన్ లాంగ్వేజి :—30 35 37 39 42 98 102 48 49 50 51 329 31 67 401 02 04 540 45 48 49 53 56 57 63 64 67 68 69 70 617 19 21 22 32 38 739 40 41 42 829 30 33.

సంస్కృతం :— 45 46 47 105 07 08 218 20 21 28 30 31 33 36 39 41 44 87 90 326—ఎ 39 403 08 12 13 15 32 33 34 573 76 607 25 84-85 744 45 47 48 49 50 52 53 54 55 837 40 41 44 45 48 49 50 54

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :— 555 828 32 36 53.

భాషాప్రవీణకు అడ్మిషన్ టెస్ట్

56 109 10 11 12 13 15 16 17 18 19 20 24 52 54 55 57 247 50 52 53 54 93-94 97 98 99 303 42 70 71 72 417 18 19 21 43 46 589 94 95 96 97 98 600 01 02 03 28 29 31 32 89 90 91 92 756 60 61 62 63 64 67—ఎ 68 69 855 57 59 61 62 63—ఎ 65 67 68 70 72 75 76 77 78 78—ఎ 79 81 82 84 85 88 88—ఎ 91 96.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :— 53 60 420 883 93 95.

రాజ్యసభలో కె. ఎల్. రావు వెల్లడి

తుఫానులు, వరదలవల్ల ఆంధ్రలో రు. 3.5 కోట్లు నష్టం : రాష్ట్రప్రభుత్వ అంచనా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 14: ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది తుఫానులవల్ల, వరదలవల్ల రు. 3.65 కోట్లు విలువైన పంటలు నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిందని నిన్న రాజ్యసభలో విద్యుచ్ఛక్తి నీటి పారుదల శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో తుఫాను, వరదలవల్ల కలిగిన నష్టాలపై డాక్టర్ రావు ఒక ప్రకటనిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రు. 2 కోట్ల విలువగల పంటలు పాడయ్యాయనీ, 40 వేలమందికి ఇళ్లు పాడయ్యాయనీ, ఆరుగురు మరణించారనీ, 700 పశువులు మృతిచెందాయనీ చెప్పారు.

పంజాబ్ సరిహద్దు రెండుసార్లు వరదవల్ల శ్రీకాకుళం జిల్లాలో ప్రాజెక్టులు, రోడ్లు, భవనాలు హెచ్చుగా దెబ్బతిన్నాయన్నారు. 1969 లో మాదిరిగా ఎచ్చాపురం, సోంపేట మధ్య కొబ్బరితోటలు కూడా యీ ఏడాది బాగా దెబ్బతిన్నాయి.

రెండు సార్లు వచ్చిన తుఫానువల్ల సుమారు 40 వేల హెక్టార్లలోని నాట్లు బాగా దెబ్బతిన్నాయి.

తుఫానువల్ల అక్టోబర్ మొదటి వారంలో వచ్చిన భారీవర్షాలు, ఆ ఫలితంగా తూర్పు గోదావరి జిల్లాలోని ఏలేరు, పంపా తాండవ నదులకు వరదలవల్ల కాకినాడవల్లం ప్రాంతాలు 45 గ్రామాలు జలమయమయ్యాయి.

తమిళనాడు స్పీకర్ చర్యవల్ల ప్రతిష్టంభన ఏర్పడే సూచన

మద్రాసు, నవంబర్ 14 : తమిళనాడు శాసనసభను నిన్న సభాపతి వాయిదా వేయడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ప్రతిష్టంభనకు దారితీయవచ్చునని యిక్కడ రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు.

రాజ్యాంగ రీత్యా తనకు గల బాధ్యతలను తప్పించుకోవడానికి లేదా తనను తొలగించే ప్రయత్నాలను తప్పించుకొనడానికి సభాపతి ఈ చర్య గైకొన్నారని భావిస్తేనే శాసనసభను తిరిగి సమావేశపర్చవలసిందిగా గవర్నర్ ఉత్తర్వు చేయ వీలున్నదని వారు అన్నారు.

అప్పుడు కూడా సభకు అధ్యక్షత వహించ దానికి హక్కుగల సభాపతి నిన్న చేసిన పనినే తిరిగి చేయవచ్చు, తనను తొలగించడానికి సంబంధించిన తీర్మానం చర్చకు వచ్చినప్పుడు మాత్రమే ఆయన సభాధ్యక్షస్థానాన్ని ఖాళీ చేయవలసి వుంటుంది.

సభాపతి నిన్న సభను నిరవధికంగా వాయిదా వేయలేదు గనుక ప్రస్తుత దశలో గవర్నర్ జోక్యం చేసుకొనజాలరని న్యాయ నిపుణులు కొందరు చెబుతున్నారు.

1968లో పంజాబ్ శాసనసభను సభాపతి వాయిదా వేసినప్పుడు రాష్ట్ర గవర్నర్ సభను సమావేశపర్చడానికి ఆర్డినెన్స్ జారీచేశారని, తమిళనాడు శాసనసభ విషయంలో ఈ పరిస్థితి లేదని వారు అన్నారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక

సక్రమంగా ఎన్నికయిన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి రాజకీయ పక్షాలు ప్రజాస్వామిక పద్ధతులే గాకహింసాయుత పద్ధతులను అవసరిస్తే రాష్ట్రం 'రణరంగం'గా మారగలదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి హెచ్చరించారు.

ప్రభుత్వంతో సహకరించి, రాష్ట్రంలో ప్రజాస్వామిక సాంప్రదాయాలు కాపాడడానికి తోడ్పడవలసిందని ఆయన రాష్ట్ర శాసన మండలిలో ఒక వాయిదా తీర్మానానికి బదులుగా చేసిన ప్రకటనలో అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

దుర్భిక్ష పరిస్థితిపై షిండే వివరణ

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షిండే నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ, దుర్భిక్షంవల్ల, ఇతర ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగిన నష్టాల వివరాలు వివిధ రాష్ట్రాలనుంచి పూర్తిగా అందలేదన్నారు. దుర్భిక్ష సహాయం కార్యక్రమాలకు రు. 76.5 కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అంచనా వేయగా కేంద్రం రు.28 కోట్లు సహాయం చేయడానికి సమ్మతించిందన్నారు. ఆర్థికశాఖ ఇదివరకే రు. 4.5 కోట్లు మొత్తాన్ని విడుదల చేసింది.

ఖమ్మంలో వ్యవసాయ క్షేత్రం

మరో ప్రశ్నకు శ్రీ షిండే జవాబిస్తూ ఖమ్మంలో ప్రభుత్వం నెలకొల్పదలచిన వ్యవసాయ క్షేత్రానికి రు. 1.6 కోట్లుకేటాయించి అవసరం కాగలదన్నారు. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల సంస్థ అక్కడికి నిపుణుల సంఘాన్ని పంపిందనీ, ఈ క్షేత్రాన్ని నెలకొల్పే స్థలాన్ని అభివృద్ధిచేయడం జరిగిందనీ, అయితే నీరు మొదలైన వాటిని గురించి మరికొన్ని వివరాలు కావలసి ఉన్నాయనీ అన్నారు. ఈ క్షేత్రాన్ని నెలకొల్పడంలో ప్రధాన ఆశయం సస్య విత్తనాన్ని జయప్రదం చేయడానికి హెచ్చు రాబడి రకాల ఆహార ధాన్యాల విత్తనాలను తయారు చేసి, రైతులకు సరఫరా చేయడం అన్నారు.

సాలూరులో నిరాహారదీక్షలు

సాలూరు, నవంబరు 14 : ముక్కి నిబంధనల అమలుకు నిరసనగా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తాలూకా కార్యాలయం ముంగిట జట్టు వారీగా నిరాహార దీక్షలు ప్రారంభించారు.

అన్ని ముఖ్య కేంద్రములలో నవంబర్ 17 వి డుదల



సినిమా ప్రకటనలు
తప్పక చూడండి !





ఆంధ్రప్రేక్షకుల ఆదరాభిమానాలు నేటికి రికార్డు కలెక్షన్లతో నడుస్తు ముచ్చటైన మీడవ వారంలోకి ప్రవేశిస్తున్న గొల్డెన్ జుబ్లీ దర్శకనిర్మాత మనోజ్ కుమార్ సమర్పించు మరోక చిత్రం!



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226A